విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

ప్రశ్నించడం అందరి హక్కు..

# పెన్ సత్తా

PEN SATTA Telugu Daily



సంపుటి : 4 | సంచిక :61 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శుక్రవారం 24 జూలై 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


## డీఆర్‌డీఓ మరో ఘనత

- 'కుశ' క్షిపణి ప్రయోగం విజయవంతం
- విజయవంతంగా 'కుశ' క్షిపణి తొలి ప్రయోగం
- ఒడిశా తీరంలో పరీక్ష నిర్వహించిన డీఆర్‌డీఓ
- సుదూర గగనతల లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం
- రక్షణ రంగంలో ఇదొక మైలురాయి అన్న రాజ్‌నాథ్ సింగ్
- విదేశీ దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుందని వెల్లడి



## పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం

- ప్రధాని మోదీ హామీ.. గంటల్లోనే కార్యాచరణ..
- ఫాస్ట్-ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు
- కొత్త యాంటీ-చీటింగ్ చట్టం కింద పేపర్ లీకేజీ కేసుల విచారణ
- దోషులుగా తేలితే 5 ఏళ్ల జైలు, రూ.10 లక్షల వరకు జరిమానా
- తొలి దశలో నాలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక కోర్టుల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం
- యువత భవిష్యత్తుతో ఆడుకునే వారిని వదిలిపెట్టేది లేదన్న మోదీ






### ప్రపంచ అనిశ్చితుల మధ్యా భారత్ బలంగా ముందుకు సాగుతోంది

- వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటన్న ఆర్‌బీఐ
- జూన్ వరకు ఆర్థిక కార్యకలాపాలు బలంగా కొనసాగినట్లు వెల్లడి

# ప్రతి భూమికి ప్రత్యేక ఐడీ



- రికార్డులు సరిగా లేక మోసాలు
- 'మీ భూమి-బ్లాక్ చెయిన్'తో అక్రమాలకు చెక్: సీఎం చంద్రబాబు
- ఏపీలో భూముల రక్షణకు సరికొత్త సాంకేతికత
- సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి
- ప్రతి ల్యాండ్ పార్సిల్‌కు ప్రత్యేక డిజిటల్ ఐడీ కేటాయింపు

**అమరావతి**

రాష్ట్రంలో భూముల రికార్డుల భద్రత కోసం కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసింది. అత్యాధునిక సాంకేతికతతో 'మీ భూమి - బ్లాక్ చెయిన్' వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. రాష్ట్ర సచివాలయం నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పైలట్ ప్రాజెక్టును వర్చువల్‌గా ప్రారంభించారు. భూ రికార్డులు సరిగా లేకపోవడం వల్లే విలువైన భూముల విషయంలో భారీగా మోసాలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా సీఎం వెల్లడించారు. సరికొత్త సాంకేతికతతో ఈ అక్రమాలకు శాశ్వతంగా చెక్ పెట్టనున్నట్లు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంతో పోల్చుకుంటే వివరాలు 2లో..



## పేదలకు వరంగా తల్లికి వం'ధనం'

- పలువురి తల్లుల ఖాతాల్లో అర లక్షకుపైగా జమ
- పేదలకు వరంగా మారుతోన్న తల్లికి వందనం పథకం
- నిధుల జమపై లబ్ధిదారుల్లో సంతోషం
- అనంతపురం జిల్లాలో ఒకే కుటుంబంలో 6 మంది పిల్లలకు రూ.78 వేలు జమ



## సిలిండర్‌పై రూ.700కుపైగా సబ్సిడీ!

- పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపుపై క్లారిటీ ఇవ్వని కేంద్రం
- అంతర్జాతీయ ధరలు పెరిగినా రూ.942కే గృహ ఎల్పీజీ సిలిండర్
- 14.2 కిలోల సిలిండర్‌పై జూన్‌లో రూ.700కు పైగా పరోక్ష సబ్సిడీ

## హిట్లర్ పుట్టిన ఇల్లు ఇకపై పోలీస్ స్టేషన్

- నియో-నాజీలకు యాత్రాస్థలంగా మారకుండా నిరోధించడమే లక్ష్యం
- 20 మిలియన్ యూరోల భారీ వ్యయంతో భవనం పునరుద్ధరణ
- ప్రభుత్వ నిర్ణయంపై మిశ్రమ స్పందనలు, హక్కుల సంఘాల విమర్శలు
- చరిత్రను మరుగునపరిచే ప్రయత్నమంటూ పలువురి ఆరోపణ




## పారదర్శకంగా రాష్ట్ర లిటిగేషన్ పాలసీ అమలు



- గుజరాత్ తరహాలో ప్రత్యేక పోర్టల్
- పర్యవేక్షణకు మానిటరింగ్ సెల్ ఏర్పాటు
- ఏపీ లిటిగేషన్ పాలసీపై కేబినెట్ సబ్ కమిటీలో మంత్రి మనోహర్

**అమరావతి**

పారదర్శకత, జవాబుదారీతనం కలిగిన రాష్ట్ర లిటిగేషన్ పాలసీ అమలుకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. శాఖల పరిధిలో కోర్టుల్లోకి కేసులను నిరంతర పర్యవేక్షణకు ఓ ప్రత్యేకమైన పద్ధతిని తీసుకురానున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లిటిగేషన్ పాలసీ పై కేబినెట్ సబ్ కమిటీ సమావేశం సచివాలయంలో గురువారం సాయంత్రం జరిగింది. మంత్రులు ఎండీ ఫారుక్, సత్యకుమార్ లతో కలిసి మనోహర్ గారు పాల్గొని, పాలసీకి సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా న్యాయ శాఖ వివరాలు 2లో..



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై తగ్గేదేలే..

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌పై వెనక్కి తగ్గేది లేదన్న సీజేపీ
- తదుపరి చర్యలు నిరసన స్థలమైన జంతర్ మంతర్‌లోనే జరగాలని డిమాండ్
- కేంద్ర మంత్రి నడ్డాతో జరిగిన చర్చలు సమయం వృథా చేశాయని ఆరోపణ
- సోనమ్ వాంగ్‌చుక్ తన దీక్షను విరమించాలని సీజేపీ విజ్ఞప్తి
- ప్రధాని అసమర్థత వల్లే పేపర్ లీకులు జరుగుతున్నాయని విమర్శలు

## పుష్కరాల రోజు పోలవరం ప్రారంభోత్సవం!



- ఏ సమస్యైనా పరిష్కారమయ్యే వరకు ఇన్‌ఛార్జ్ మంత్రులదే బాధ్యత
- ఉత్తరాంధ్ర 6 జిల్లాల్లో పింఛన్ల పంపిణీ ఒకరోజు ముందే
- పింఛన్లు ఇచ్చేసి ప్రధాని పర్యటన కార్యక్రమంలో నిమగ్నం కావాలన్న సీఎం
- అజెండా అంశాలు ముగిశాక పలు అంశాలపై సుదీర్ఘ చర్చ

**అమరావతి**

రాష్ట్ర మంత్రివర్గం భేటీలో అజెండా అంశాలు ముగిశాక లోటు వర్షపాతం, ఎల్‌నినో ప్రభావంపై సుదీర్ఘంగా చర్చించారు. వ్యవసాయ రంగం - జలవనరులు, పౌరసరఫరాలు, పరిశ్రమలు, పంచాయితీ రాజ్, ఆర్థిక శాఖలు సమన్వయంతో సంక్షోభాన్ని సవాలుగా తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. తాగు నీటికి తొలి ప్రాధాన్యం, పశుగ్రాసానికి తదుపరి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులు మంత్రులు వివరించాలన్నారు. ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏ సమస్య ఎక్కడ తలెత్తినా ఇన్ఛార్జ్ మంత్రులు చొరవ తీసుకోవాలని సీఎం చంద్రబాబు మంత్రులకు సూచించారు. క్షేత్రస్థాయికి వెళ్లి సమస్య పరిష్కారం అయ్యేవరకు ఇన్ఛార్జ్ మంత్రులదే బాధ్యత అని స్పష్టం చేశారు. భోగాపురం ప్రధాని పర్యటన వివరాలు మంత్రులకు సీఎం వివరించారు. ఉత్తరాంధ్ర 6 జిల్లాల్లో ఫించన్లు ఒకరోజు ముందే ఇచ్చేసి ఆగస్టు 1న పూర్తి స్థాయిలో ప్రధానమంత్రి కార్యక్రమంలో నిమగ్నం కావాలని చంద్రబాబు ఆదేశించారు. దేశ వ్యాప్తంగా ఉన్న వివరాలు 2లో..

# పుష్కరాల రోజు పోలవరం ప్రారంభోత్సవం!

-మొదటిపేజీ తరువాయి

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఈసారి క్లిష్ట పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం ఉందని మంత్రులతో సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. తాగునీటికి తీవ్ర సమస్య ఎదురు కావొచ్చన్నారు. క్లిష్ట పరిస్థితులపై రైతుల్ని చైతన్యపరచాల్సిన బాధ్యత మంత్రులందరిపైనా ఉందని అభిప్రాయపడ్డారు. కృష్ణా, గుంటూరు డెల్టాలో వరి సాగు వేయకుండా రైతుల్ని చైతన్య పరచాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులు పై రైతులకు అర్థమయేలా వివరించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వెల్లడించారు.



**ఇళ్ల పట్టాలు పంపిణీకి లోకేశ్ ప్రత్యేక చొరవ**

జిల్లాల్లో ఇన్చార్జ్ మంత్రి – కలెక్టర్ కలిసి పనిచేస్తే మెజారిటీ సమస్యలు పరిష్కారం అయినట్టేనని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు తెలిపారు. ఏళ్ల తరబడి పెండింగ్ సమస్యల పరిష్కారం అయినవి ఎమ్మెల్యేలు, మంత్రులు ఓనర్షిప్ తీసుకోవాలని సూచించారు. మంగళగిరిలో ఇళ్ల పట్టాలు పంపిణీకి లోకేశ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని గుర్తు చేశారు. గంటల తరబడి నిలబడి ప్రతీ ఒక్కరికీ స్వయంగా ఇళ్ల పట్టా ఇచ్చారని అన్నారు. అన్ని చోట్లా ఎమ్మెల్యేలు మంత్రులు ఈ తరహా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి మంత్రులే బాధ్యత తీసుకోవాలన్నారు. రెండేళ్ల విజయాలపై మంత్రులు ప్రెస్?మీట్?లు పెట్టి చేతులు దులుపుకున్నారని అన్నారు. విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే అంశంలో వెనకపడ్డారన్నారు. పలాసలో రోడ్డు ప్రమాద ఘటన, టీటీడీ ఆంజనేయ స్వామి విగ్రహ చోరీ నిందితుల్ని సీసీ టీవీలు పట్టించిన తీరును సీఎం మంత్రులకు వివరించారు.

**అర్హులైన అందరికీ నేతన్న భరోసా**

నేతన్న భరోసాపై మంత్రివర్గంలో చర్చకు వచ్చింది. అర్హులైన అందరికీ నేతన్న భరోసాను అందేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో కొంతమంది అనర్హులు నేతన్న భరోసా పొందినట్లు పలువురు మంత్రులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. అర్హులకు నష్టం జరగకుండా, నిజమైన నేతన్నలకు మేలు చేసే విధంగా పథకం అమలు కావాలని అధికారులకు ఆదేశించారు. మెగా డీఎస్సీకి, ఢిల్లీ ఆందోళనలకు ముడిపెట్టాలని వైఎస్సార్సీపీ యత్నిస్తోందని మంత్రులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గొడ్డలి పార్టీ కుట్రల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లేని వివాదాలు సృష్టించటమే ఆ పార్టీ నైజం అని చంద్రబాబు మండిపడ్డారు. అలాంటి చర్యల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు. ప్రో యాక్టివ్?గా మంత్రులు ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

ఆగస్టు చివరి వారంలో ఉద్యాన హబ్‌ను మదనపల్లిలో ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆగస్టు మొదటి వారంలో ఉత్తరాంధ్రలో భోగాపురం ప్రారంభోత్సవం ఉంటే, చివర్లో రాయలసీమలో ఉద్యాన హబ్ ప్రారంభం ఉంటుందన్నారు. గోదావరి పుష్కరాల ప్రారంభ రోజునే పోలవరం ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేస్తున్నామని సీఎం వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్ర ఆశలకు రెక్కలు కల్పించామన్నారు. వెనుకబాటుతనం అనేది ఇక ఆ ప్రాంతంలో ఉండరాదని సీఎం స్పష్టం చేశారు. రెండో త్రైమాసికంలోకి అడుగు పెట్టినందున శాఖల వారీగా సమీక్షలు చేసుకోవాలని సీఎం సూచించారు. కేంద్రం నుంచి శాఖల వారీగా రావాల్సిన నిధులపై దృష్టి సారించాలన్నారు.

**ఉత్తరాంధ్ర అభివృద్ధిలో మైలురాయి**

ఉత్తరాంధ్ర అభివృద్ధిలో మైలురాయిగా నిలిచే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రానున్న వివరాలను సీఎం కేబినెట్‌కు వివరించారు. ఆగస్టు 1వ తేదీన జరిగే ఈ ప్రతిష్టాత్మక ప్రధానమంత్రి కార్యక్రమంలో మంత్రులు, అధికారులు పూర్తి స్థాయిలో నిమగ్నం కావాలని ఆదేశించారు. ఇందుకోసం ఉత్తరాంధ్రలోని 6 జిల్లాల్లో లబ్ధిదారులకు ఒక రోజు ముందే పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశారు. వెనుకబాటుతనం అనే మాటే లేకుండా ఉత్తరాంధ్ర ప్రజల ఆశలకు రెక్కలు కల్పించేలా ఈ కార్యక్రమం విజయవంతం కావాలన్నారు.

దేశంలో నదుల అనుసంధానానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సానుకూలంగా ఉందని, గంగా–కావేరి అనుసంధానంతో పాటు రాష్ట్రంలోని గోదావరి–బనకచర్ల నదుల అనుసంధానానికి ఢిల్లీ పెద్దల మద్దతు లభిస్తుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. కేంద్రం నుంచి వివిధ శాఖలకు రావలసిన నిధులపై మంత్రులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పొగాకు రైతుల సమస్యలపై కేబినెట్‌లో మూడు కీలక ప్రతిపాదనలు చర్చకు వచ్చాయని, రైతులకు రూ.60 వేల వడ్డీ లేని రుణం ఇచ్చే అంశం పరిశీలనలో ఉందన్నారు. పొగాకు బోర్డు నుంచి వయబిలిటీ గ్యాప్ ఫండ్ ఇచ్చేలా, గ్రేడింగ్ మార్పులపై కేంద్ర అధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.జ

# గోదావరి జిల్లాల్లో ఎవరి లెక్కలు వారివి

**కాకినాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు గుండెకాయ లాంటి ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అధికార కూటమి పచ్చని సంసారంలో స్థానిక సంస్థల ఎన్నికల సెగలు రేపుతోంది. రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మధ్య మైత్రి ఫెవికాల్ బంధంలా అత్యంత బలంగా కనిపిస్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయికి వచ్చేసరికి సీన్ పూర్తిగా మారుతోంది. సార్వత్రిక ఎన్నికల నాటి త్యాగాలు, సర్దుబాట్లు ఒకెత్తయితే.. ఇప్పుడు ముంచుకొస్తున్న స్థానిక సంస్థల సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల వేళ ఏ గ్రామానికి ఆ గ్రామంలో సీట్ల పంచాయితీ ముదిరిపాకాన పడుతోంది. పొత్తుల రొంపిలో ఇరు పార్టీల ద్వితీయ శ్రేణి నాయకులు, అటు తమ్ముళ్లు, ఇటు జనసైనికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.ముఖ్యంగా పిఠాపురం, భీమవరం, అమలాపురం నియోజకవర్గాల అంతర్గత గ్రామాల్లో టీడీపీ–జనసేన లీడర్ల మధ్య నడుస్తున్న కోల్డ్ వార్ ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా రచ్చకెక్కుతోంది. పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలోని పల్లెల్లో ప్రెసిడెంట్ సీటు ఎవరిదనే దానిపై హోరాహోరీ పోరు సాగుతోంది. గత ఐదేళ్లుగా వైఎస్సార్‌సీపీ వేధింపులను తట్టుకుని, కేడర్‌ను కాపాడుకుంటూ వచ్చిన స్థానిక టీడీపీ నేతలు.. ఎమ్మెల్యే సీటునే జనసేనకు త్యాగం చేశాం, కనీసం ఊరి సర్పంచ్ సీటైనా మాకు ఇవ్వకపోతే ఎలా అని గట్టిగా నిలదీస్తున్నారు. మరోవైపు, తమ అధినేత నియోజకవర్గం కాబట్టి మెజారిటీ గ్రామాలు తమకే దక్కాలని జనసైనికులు పట్టుబడుతుండటంతో అంతర్గత వర్గపోరు పీక్స్‌కు చేరింది.పశ్చిమ గోదావరి కేంద్రమైన భీమవరంలోనూ ఇదే తరహా ఉత్కంఠ వాతావరణం నెలకొంది. ఏ గ్రామంలో ఏ పార్టీ వార్డు దక్కించుకోవాలి? ఎవరికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి? అనే అంశంపై ప్రతి ఊరిలోనూ రచ్చబండ పంచాయితీలు జరుగుతున్నాయి. ఉమ్మడి వేదికలపై పైకి నవ్వుతూ షేక్‌హ్యాండ్‌లు ఇచ్చుకుంటున్న స్థానిక నేతలు.. లోపల మాత్రం ఎవరికి వారు గ్రూపు రాజకీయాలు నడుపుతున్నారు. ఒకరు పిలిచిన కార్యక్రమాలకు మరొకరు



డుమ్మా కొట్టడం, లోకల్ వాట్సాప్ గ్రూపుల్లో పరోక్ష విమర్శలతో పోస్టులు పెట్టుకోవడం వంటి పరిణామాలు క్షేత్రస్థాయిలో అసంతృప్తికి అద్దం పడుతున్నాయి. అమలాపురం రూరల్ పరిధిలో సమీకరణాలు మరింత క్లిష్టంగా మారాయి. ఇక్కడ సామాజిక వర్గాల ఈక్వేషన్లు ఎప్పుడూ హాట్ టాపిక్కే. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ.. నిధుల కేటాయింపులు, గ్రామీణ పనుల కాంట్రాక్టుల విషయంలో టీడీపీ, జనసేన ద్వితీయ శ్రేణి నేతల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా క్షేత్రస్థాయిలో మాకు సరైన ప్రాధాన్యత దక్కడం లేదు అనే గుబులు జనసేన కిందిస్థాయి లీడర్లలో కనిపిస్తుంటే.. మెజారిటీ ఓటు బ్యాంకు మాదే, సీట్ల కేటాయింపులో సింహభాగం మాకే దక్కాలి అని తమ్ముళ్లు వాదిస్తున్నారు. ఈ పట్టువిడుపులు లేని ధోరణి ఉమ్మడి జిల్లాల అంతటా కూటమి సమన్వయాన్ని దెబ్బతీస్తోంది.అసెంబ్లీ సీట్ల సర్దుబాటు కంటే స్థానిక సంస్థల సీట్ల సర్దుబాటే చంద్రబాబు–పవన్ కళ్యాణ్‌లకు అసలైన పరీక్ష అని చెబుతున్నారు. ఎందుకంటే ఎమ్మెల్యే సీటు అనేది నియోజకవర్గానికి ఒక్కటే ఉంటుంది కాబట్టి నచ్చజెప్పడం సులువు. కానీ, వేలాదిగా ఉండే వార్డులు, వందలాదిగా ఉండే సర్పంచ్ స్థానాల్లో ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా సదరు లీడర్ రెబెల్‌గా మారే ప్రమాదం ఉంది లేదా పక్కనే పొంచి ఉన్న విపక్ష వైఎస్సార్‌సీపీకి లాభం చేకూర్చే అవకాశం ఉంది. గోదావరి జిల్లాల్లో ఏ మాత్రం తేడా వచ్చినా అది రాష్ట్ర వ్యాప్త కూటమి గ్రాఫ్‌పై ప్రభావం చూపిస్తుంది. ముగింపుగా చెప్పాలంటే.. గోదావరి జిల్లాల గ్రామాల్లో తమ్ముళ్లు, సైనికుల మధ్య సాగుతున్న ఈ సీట్ల పంచాయితీని అధిష్టానం ఎంత త్వరగా సెటిల్ చేస్తే అంత మంచిది. పైస్థాయిలో ఉన్న దోస్తీ.. కిందిస్థాయి గడప దాకా చేరకపోతే, స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఉమ్మడి జిల్లాల కోటల్లో అంతర్గత తిరుగుబాట్లు తప్పవు. మరి ఈ పొత్తుల రొంపి నుంచి ఇరు పార్టీల స్థానిక లీడర్లను చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎలా గట్టెక్కిస్తారో చూడాలి.

# 13 మంది మంత్రులకే డేంజర్ బెల్స్

**విజయవాడ :** ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇటీవలే రెండేళ్లు పూర్తి చేసుకుంది. గత ఎన్నికల్లో ఎవ్వరూ ఊహించని విధంగా కేవలం 11 సీట్లకు మాత్రమే పరిమితం అయిన వైఎస్సార్‌సీపీ అసలు ఇప్పట్లో పుంజుకుంటుందా ? ఆ పార్టీ కేడర్ రోడ్డెక్కుతారా ? అన్న సందేహాలు అందరిలోనూ కలిగాయి. కానీ ఆశ్చర్యంగా రెండేళ్లకే ఆ పార్టీ నాయకత్వం ఇస్తోన్న పిలుపునకు వైసీపీ కేడర్ ఉత్సాహంగా రోడ్లెక్కేస్తున్నారు. వైసీపీ ఇంత త్వరగా కోలుకుని మూడు పార్టీల కూటమి ప్రభుత్వంతో ఢీ అంటే ఢీ అనే పరిస్థితి వస్తుందని ఎవ్వరూ ఊహించి ఉండరు. దీనికి చాలా కారణాలు, తప్పులు కనిపిస్తున్నాయి. ఎమ్మెల్యేల ఇష్టారాజ్యం అయిపోయింది. ఎమ్మెల్యేలు ఎవ్వరూ ముఖ్యమంత్రి లేదా తమ పార్టీ అధినేతలు చెప్పినట్టు వినే పరిస్థితి లేదు. ఈ విషయంలో పరిస్థితి చేయిదాటిపోయింది. చంద్రబాబు గతానికి భిన్నంగా ఈ సారి తన కేబినెట్లో కొత్త వాళ్లకు అవకాశం ఇచ్చారు. వాళ్లలో ఎక్కువ మంది తొలిసారి అసెంబ్లీకి ఎన్నికైన వారు కూడా ఉన్నారు. వీళ్లు తమ శాఖల పరంగా పట్టు సాధించడంలోనూ , ఇటు పార్టీకి ఉపయోగపడడంలోనూ దారుణంగా విఫలమవుతున్నారు. తెలుగుదేశం నుంచి కేబినెట్ మంత్రులుగా ఉన్న వారిలో ఏకంగా 13 మంది కొత్తవాళ్లే ఉన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇదే కేబినెట్‌తో చంద్రబాబు ఎన్నికలకు వెళితే ఖచ్చితంగా ఇబ్బందులు తప్పవని పార్టీలో సీనియర్ నాయకులు తమ అంతర్గత చర్చల్లో సంభాషించుకుంటున్నారు.శాఖలకు మంత్రులుగా ఎవరు ఉన్నా .. జిల్లాల పరంగా పవర్ ఫుల్ వ్యక్తులు లేకపోతే ఖచ్చితంగా అది ఎన్నికలపై, జిల్లా అభివృద్ధిపై ప్రభావం చూపుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎన్నికలకు మరో మూడేళ్ల టైం కూడా లేదు.. అందుకే డైనమిక్‌గా ఉండేవాళ్లకే కేబినెట్లో చోటు కల్పించాల్సిన అవసరం ఉంది. కేబినెట్లో ఉన్న మంత్రుల్లో ఎక్కువ మంది మంత్రుల పనితీరుపై కూడా చంద్రబాబు, లోకేష్ ఇద్దరూ ఎంతమాత్రం సంతృప్తిగా లేరని అంటున్నారు. దసరాకు కాస్త అటూ ఇటూగా కేబినెట్లో మార్పులు, చేర్పులు ఉండవచ్చని అంటున్నారు. ఫస్ట్ టైం ఛాన్స్ మిస్ అయ్యిన వారికి రెండో విడతలో ఖచ్చితంగా ఛాన్స్ ఇస్తారని అంటున్నారు.తొలిసారి కేబినెట్లో చోటు దక్కించుకున్న వాళ్లలో అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, సుభాష్, సవిత, టి జీ భరత్, బి సి జనార్దన్ రెడ్డి , నిమ్మల రామానాయుడు, గుమ్మడి సంధ్యా రాణి, డోలా బాల వీరాంజనేయ స్వామి ఉండగా.. వీరిలో సగానికి పైగా మంత్రుల పనితీరు అసలు ఏ మాత్రం బాగోలేదంటున్నారు. విచిత్రం ఏంటంటే సీనియర్ ఎమ్మెల్యేలు మంత్రులుగా ఉన్నచోట కూడా ఆరోపణలు వస్తున్నాయి. రెవెన్యూ, విద్యుత్ శాఖ, ఆర్థికశాఖలపై కూడా ప్రజల్లోనూ, ప్రభుత్వ వర్గాల్లో అంత సంతృప్తి లేదంటున్నారు ఇక అన్నింటింకి మించి కూటమి ప్రభుత్వంలో బిల్స్ వైసీపీ నేతలు చెప్పిన వాళ్లకు క్లియర్ అవుతున్నాయన్నది బయటకు వచ్చేసింది. టీజీ భరత్ వివాద రహితుడే అయినా ఆయన శాఖ ఆయన చేతుల్లో లేదంటున్నారు. రాష్ట్రానికి ఏ పరిశ్రమ, పెట్టుబడి వచ్చినా అది లోకేష్ ఖాతాలోకి వెళ్లిపోతోంది. కొన్ని పరిశ్రమల ప్రారంభోత్సవానికి కూడా సంబంధిత శాఖా మంత్రికి ఆహ్వానం ఉండడం లేదని సచివాలయ వర్గాల్లో చెవులు కొరుక్కుంటున్నారు. ఏదేమైనా అటు మంత్రుల పట్ల, ఇటు ప్రభుత్వం పట్ల, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలు విషయంలోనూ ప్రజలు అయితే సంతృప్తిగా లేకపోవడంతోనూ రెండేళ్లకే ఇంత వ్యతిరేకత కనపడుతోందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

## యండి పియస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**యండి పియస్ మాదిగ దళ పోరాట సమితి వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గారి ఆదేశాల మేరకు**

**యండి పియస్ వీరబల్లి మండల అధ్యక్షుడు గురజాల నాగరాజ అధ్యక్షతన నూతన కమిటీని నిర్మాణం**



కడప జిల్లా వీరబల్లి మండలం గడికోట పంచాయతీ లో యండి పియస్ మాదిగ దళ పోరాట సమితి గడికోట గ్రామ అధ్యక్షుడు చెన్నూరు నాగరాజు, గ్రామ ఉపాధ్యక్షుడిగా వెంకటేశును ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వీరబల్లి మండల అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూపెద్దపల్లి శేఖర్ అన్న జాతి అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతూ ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి సమస్యను సాల్వ్ చేసే విధంగా ముందుకు పోతున్నారు.కావున గ్రామం మండల నియోజకవర్గ మారుమూల ప్రాంతాల్లో ఉన్నటువంటి జాతి యువకులు మహిళలు విద్యార్థులు ప్రతి ఒక్కరు కూడా పెద్దపల్లి శేఖర్ అన్న గారి అడుగుజాడల్లో నడుస్తుంది జాతి అభివృద్ధిలో భాగం కావాలని తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో వెంకటేష్, అంజి, చిరంజీవి, ఠాగూర్, నరేంద్ర, వంశీ, అంజి, రెడ్డయ్య, మధు, తదితరులు పాల్గొన్నారు

## 155 వడ్ల సంచుల దొంగతనం కేసు ఛేదన.. ముగ్గురి అరెస్ట్

మండలంలోని నాగలదిన్నె గ్రామంలో జరిగిన 155 వడ్ల సంచుల దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్సై తిమ్మారెడ్డి తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం.. నాగలదిన్నె గ్రామ సచివాలయం వెనుక ఉన్న గోదాంలో రంగయ్య శెట్టికి చెందిన 155 వడ్ల సంచులు 2026 ఏప్రిల్ 15, జూన్ 6 తేదీల్లో దొంగిలించబడ్డాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, జూలై 23న నాగలదిన్నె గ్రామానికి చెందిన పుల్లారెడ్డి, మన్సూర్, రంగస్వామిలను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 155 వడ్ల సంచులతో పాటు దొంగతనానికి ఉపయోగించిన ఒక ట్రాక్టర్, ఒక టెంపోను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ముగ్గురినీ న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.

## పేదలకు వరంగా తల్లికి వం'ధనం'

కూటమి ప్రభుత్వం అందజేస్తున్న 'తల్లికి వందనం' లబ్ధి పేదలకు వరంగా మారుతోంది. అల్పాదాయ కుటుంబాల్లోని పిల్లల చదువును ప్రోత్సహించేలా, బిడ్డల భవిష్యత్తుకు భరోసా కల్పించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తోంది. దీంతో అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి ఏటా రూ. 15,000 కేటాయించగా, అందులో పాఠశాలల నిర్వహణ కోసం రూ. 2,000 మినహాయించి, మిగిలిన రూ. 13,000 నేరుగా తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది. తాజాగా తల్లికి వందనం నిధుల జమపై లబ్ధిదారుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. నలుగురు, ఐదుగురు పిల్లలున్న తల్లులు ఒకేసారి తమ ఖాతాల్లో అర లక్షకుపైగా జమయ్యాయంటూ సంబరపడుతున్నారు. ప్రధానంగా కూలిపనులకు వెళ్లే కుటుంబాలైతే ఒక్కసారిగా ఇంత మొత్తంలో డబ్బు చూడడం ఇదే మొదటిసారంటూ ఉద్వేగానికి లోనవుతున్నారు. కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకుందంటూ కృతజ్ఞతలు చెప్తున్నారు.

**ఒకే ఇంట్లో ఆరుగురికి తల్లికి వందనం**

అనంతపురం జిల్లా కుందుర్పికి చెందిన వడ్డే రాము, పద్మావతి దంపతులకు ఐదుగురు అమ్మాయిలు, ఒక అబ్బాయి సంతానం. ప్రభుత్వం విడుదల చేసిన తల్లికి వందనం పథకంలో ఆరుగురికీ కలిపి రూ.78 వేల నగదు జమ అయింది. పెద్ద అమ్మాయి పుష్పావతి ఇంటర్ ఫస్టియర్ కాగా, అఖిల, కవిత, వాణి, నవిక, పరమేశ్వర్ కుందుర్పి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. తల్లిదండ్రులు రాళ్లు కొట్టే పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. నగదు జమ కావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు 'తల్లికి వందనం' నిధులను ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కడపలోని ప్రధాన పోస్టాఫీస్ వద్ద విద్యార్థుల తల్లులు బారులు తీరారు. డబ్బులు తీసుకునేందుకు భారీగా తరలివచ్చిన మహిళలు గంటల తరబడి క్యూలో వేచి ఉన్నారు. వారి కోసం కార్యాలయం వద్ద అధికారులు నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేసి రోజుకు రూ.25 వేల చొప్పున నగదు ఇస్తున్నారు. లబ్ధిదారులు సమీపంలోని ఏ పోస్టాఫీస్‌లోనైనా డబ్బులు తీసుకోవచ్చని, నగదు పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు చెబుతున్నారు.

**ఈ ఏడాది 67.47 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి :**

తల్లికి వందనం పథకం ద్వారా అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.13,000 జమ
ఒకటి నుంచి ఇంటర్ వరకు ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంత మందికీ వర్తింపు
ఈ ఏడాది 67.47 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి
తల్లికి వందనం కోసం రూ.10,120.78 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం.
ఈనెల 24 వరకు తల్లుల ఖాతాల్లో నిధుల జమ
తల్లికి వందనం పథకానికి అర్హతలు ఇవే :
ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులు అర్హులు
రేషన్ కార్డు కలిగి ఉండాలి
గ్రామాల్లో నెలకు రూ.10 వేలు, పట్టణాల్లో రూ.12 వేలకు మించి ఆదాయం ఉండకూడదు
టాక్సీ, ట్రాక్టర్, ఆటోలు మినహా ఇతర ఫోర్ వీలర్ వెహికల్ కలిగి ఉండకూడదు
ఇంటి విద్యుత్ వినియోగం 300 యూనిట్లకు మించి ఉండకూడదు
పట్టణాల్లో 1,000 చదరపు అడుగులకు మించి స్థలం ఉండకూడదు
ప్రభుత్వ ఉద్యోగులు, ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లించేవారు అనర్హులు
డబ్బులు అందకపోతే ఏం చేయాలి?
మీ గ్రామ, వార్డు పరిధిలోని సచివాలయాన్ని సంప్రదించాలి
గ్రీవెన్సులో ఫిర్యాదులు చేసి సమస్యను పరిష్కరించుకోవాలి
డబ్బులు పడనివారికి గ్రీవెన్సులో ఫిర్యాదు చేసే అవకాశం ప్రభుత్వం కల్పిస్తోంది
గ్రామ, వార్డు సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలి
మీ సమస్యను విని గ్రీవెన్స్ నమోదు చేస్తారు
నిర్ణీత తేదీలోగా సచివాలయంలో గ్రీవెన్స్ నమోదు చేయాలి

## ప్రతి భూమికి ప్రత్యేక ఐడీ

-మొదటిపేజీ తరువాయి

ఏపీలో భూ వివాదాలు (ల్యాండ్ లిటిగేషన్లు) తక్కువేనని ముఖ్యమంత్రి అన్నారు. కానీ, గత ప్రభుత్వ విధానాల వల్ల ఏపీలోనూ భూ తగాదాలు, వివాదాలు బాగా పెరిగాయని మండిపడ్డారు. ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపేందుకే ఈ ప్రాజెక్టును తీసుకొచ్చామన్నారు. ఇప్పుడు ప్రారంభించిన 'మీ భూమి–బ్లాక్ చైన్' వ్యవస్థ ద్వారా రైతుల భూములకు భవిష్యత్తులో శాశ్వత భద్రత దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు.

**టాంపర్ ప్రూఫ్ వ్యవస్థగా**

భూ రికార్డులకు సంబంధించి టాంపర్ ప్రూఫ్ (రికార్డులు మార్చడానికి వీల్లేని) వ్యవస్థను ప్రభుత్వం తెస్తోంది.

# నీటిపారుదల కాలువల నిర్మాణం, పూడిక తీత పనులను పూర్తి చేయాలి.





జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్.

**అనకాపల్లి, పెన్ సత్తా, జూలై 23:** నీటిపారుదల కాలువల నిర్మాణం, పూడిక తీత పనులను ఆగస్టు 14 లోగా పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇరిగేషన్ అధికారులతో భూ నిర్వహణ, నీటిపారుదల ప్రాజెక్టుల పై జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాలువల నిర్మాణం, లైనింగ్, పూడిక తీత మరియు స్ట్రక్చర్ల పురోగతి వివిధ ప్యాకేజీల వారీగా జరుగుతున్న పనుల పురోగతిని క్షేత్రస్థాయి గణాంకాలతో పరిశీలించి, అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎర్త్ వర్క్, కాలువ తవ్వకం పనులు ?ప్రతిపాదించిన 30.93 లక్షల క్యూబిక్ మీటర్ల తవ్వకం పనుల్లో మెజారిటీ పనులు పూర్తయినందున, మిగిలిన ఎంబ్యాంక్మెంట్, క్లియరెన్స్ పనులన్నింటినీ ఆగస్టు 10 వ తేదీ నాటికి పూర్తిగా ముగించాలన్నారు. ప్యాకేజీల వారీగా మంజూరైన స్ట్రక్చర్లలో (కల్వర్టులు, అప్రోచ్ రోడ్లు, సీలింగ్ వర్క్స్) పురోగతి వేగవంతం చేయాలని, ప్రాధాన్యత కలిగిన స్ట్రక్చర్ల పనులను వచ్చే గురువారం నాటికి పూర్తి చేసి నివేదించాలని. వై.ఎల్.ఎం.సి కాలువ పూడిక తీత అనకాపల్లి జిల్లా పరిధి లోని 31 కిలో మీటర్ల వై.ఎల్.ఎం.సి కాలువ పరిధిలో పూడిక తీత, సిల్ట్ తొలగింపు పనులను వేగవంతం చేయాలన్నారు. నీటి విడుదల సమయానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా నీరు సజావుగా ప్రవహించేలా కాలువను సిద్ధం చేయాలని, ఆగస్టు 14 నాటికి లక్ష్యాల పూర్తిచేసి ప్రాజెక్ట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. పాత, ఉన్నత స్ట్రక్చర్లలో ఏవైనా మరమ్మతులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాల్లో ఎలాంటి రాజీ పడకూడదని, గడువు లోగా పనులు పూర్తి పూర్తిచేయాలని ఆదేశించారు.

# లోకమాన్య బాల గంగాధర్ తిలక్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**అనకాపల్లి, పెన్ సత్తా, జులై 23:**ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్యులు విల్లూరి శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు దాడి వాసు, అనకాపల్లి నగర అధ్యక్షులు, ఆళ్ల ప్రవీణ్ కుమార్ నగర కార్యదర్శి కుంచా చిన్ను, విశ్వహిందూ పరిషత్ మాజీ జిల్లా అధ్యక్షులు బొంకుపల్లి సత్యనారాయణల ఆధ్వర్యంలో గూడ్స్ రోడ్ ప్రాంతంలో ఇంద్ర జమున హాల్ వద్ద హిందువుల బంధువుల సమక్షంలో, స్వాతంత్ర ఉద్యమ నేత, వినాయక చవితి రథసారథి, లోకమాన్య బాల గంగాధర్ తిలక్ 170 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు అందరూ పాల్గొన్నారు.



# సమగ్ర పోషక ఎరువుల వినియో వినియోగం గురించి అవగాహన





**మునగపాక, పెన్ సత్తా, జులై 23:** మండలం లోని వాడ్రాపల్లి గ్రామం, వ్యవసాయ శాఖ, ఆత్మ వారి సౌజన్యంతో రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం డిడిఏ సిహెచ్ సుబ్రమణ్యం మాట్లాడుతూ సమగ్ర పోషక ఎరువుల వినియో వినియోగం గురించి రైతులకు వివరించారు. ప్రతి రైతు కూడా ఈ పంట నమోనా చేసుకోవాలని తెలిపారు. పంటలేసిన రైతులందరూ పంట భీమా తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. ఈ పంట బీమా మీసేవ సెంటర్లో చేయడం జరుగుతుందని తెలిపారు. జీవన ఎరువులు గురించి రైతులకు తెలిపారు. జీవని ఎరువులు అయినటువంటి కేఆర్బి, పిఎస్బి, ఏఎస్బి, వంటి జీవన ఎరువులు వాడే విధానం గురించి రైతులకు వివరించారు. అనకాపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు కే. ధనలక్ష్మి మాట్లాడుతూ వ్యవసాయంలో సమగ్ర పోషక ఎరువులు వినియోగం, వ్యవసాయంలో అధిక దిగుబడిలు సాధించడంతోపాటు నేల సారాన్ని కాపాడుకోవడానికి సమగ్ర పోషక ఎరువులు వినియోగం ఎంత అవసరం అని,ఇందులో రసాయన ఎరువులతో పాటు, సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు, పచ్చి రొట్ట ఎరువులు సమతుల్యంగా ఉపయోగించాలన్నారు. కేవలం రసాయన ఎరువుల పై మాత్రమే ఆధారపడకుండా నేల పరీక్షలు ఆధారంగా అవసర మైన మోతాదులో ఎరువులు వాడితే పంటలు బాగా పెరుగుతాయని, దిగుబడి మెరుగుపడి, నేల సార పెరుగుతుందని, పంట దిగుబడి మెరుగువుతుందని ఎరువులు ఖర్చు తగ్గుతుందని పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. రైతులు సమగ్ర పోషక ఎరువులు వినియోగం పాటించి సుస్థిర వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం విజ్ఞాన ప్రధాన శాస్త్రవేత్త ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయంలో సమగ్ర పోషక ఎరువులు వినియోగం పై రైతులు తప్పనిసరిగా పద్ధతులు పాటించాలని తెలిపారు. అదే విధంగా ప్రతి రైతు తప్పనిసరిగా రసాయనికి ఎరువులు బదులుగా, జీవన ఎరువులు వాడాలని తెలిపారు. రైతులు ఈ జీవన ఎరువులు వాడకం వలన భూమి సారవంతం అవుతుందని తెలిపారు. అదే విధంగా రైతులు సేంద్రియ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం పద్ధతులు పాటించాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి జోష్ణ కుమారి మాట్లాడుతూ రైతులు అందరూ తప్పనిసరిగా సమగ్ర పోషక ఎరువులు వినియోగం పాటించాలని తెలిపారు. అదే విధంగా వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న పథకములు, రాయితీలు గురించి వివరించారు, రైతులు ఈ పంట నమోనా అతి రైతు తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. వరి పంట వేసిన రైతులు పంట భీమా తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. ఆత్మ ఏటీఎం పి రామకృష్ణ మాట్లాడుతూ ఆత్మ, వ్యవసాయ శాఖ ద్వారా ప్రతి మండలంలో రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా సమగ్ర పోషక ఎరువులు వినియోగం పై రైతులుకు అవగాహన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ

కార్యక్రమంలో మల్ల వరహా నరసింహా రావు, మాల శేషు, మల్ల మల్లయ్య నాయుడు, మల్ల కనుమ నాయుడు, పెతకం శెట్టి రామ జోగినాయుడు, మద్దాల నరసింహారావు, కాండ్రేగుల రాము, మల్ల శంకర్ అని తెలిపారు.

# గంజాయి అక్రమ రవాణా కేసులో పరారీలో ఉన్న ఇద్దరు నిందితుల అరెస్ట్.

**రావికమతం, పెన్ సత్తా, జూలై 23:** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కఠిన ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గంజాయి అక్రమ రవాణా, విక్రయాల నిరోధానికి పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో రావికమతం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి కేసులో పరారీలో ఉన్న ఇద్దరు ముఖ్య నిందితులను పోలీసులు గురువారం అరెస్టు చేశారు.
కొత్తకోట సి.ఐ జి.కోటేశ్వరరావు పర్యవేక్షణలో, రావికమతం ఎస్.ఐ రఘు వర్మ, సిబ్బంది పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి నిందితులను అదుపు లోకి తీసుకున్నారు.
అరెస్టయిన నిందితులను గురువారం న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, న్యాయమూర్తి ఉత్తర్వుల మేరకు వారిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించడం జరిగింది. అనకాపల్లి జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా లేదా విక్రయాలకు పాల్పడే వారి పై నార్కోటిక్ డ్రగ్స్ చట్టం (ఎన్డిపిఎస్ యాక్ట్) కింద కఠిన చర్యలు తప్పవని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.



# గ్రంథాలయానికి ఉచితంగా పుస్తకాలను అందజేసిన ఎమ్మెస్కో



**అనకాపల్లి, పెన్ సత్తా, జూలై 23:** జిల్లాలోని పాఠకులకు నాణ్య మైన విజ్ఞానాన్ని అందుబాటు లోకి తీసుకురావాలనే ఉద్దేశంతో విజయవాడకు చెందిన ఎమ్మెస్కో బుక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి ఉచితంగా అందజేసిన వివిధ నూతన పుస్తకాలను గురువారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వి. సతీష్ కుమార్తో కలిసి ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెస్కో సంస్థ అందించిన పుస్తకాలు విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు, పాఠకులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ పుస్తకాలను జిల్లాలోని అన్ని శాఖా గ్రంథాలయాలకు సర్క్యులేట్ చేసి, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రంథాలయాల వినియోగాన్ని ప్రజలు మరింతగా పెంచుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు.

# మాడుగులలో నిర్వహించాల్సిన పీజీఆర్ఎస్ రద్దు.



**మాడుగుల, పెన్ సత్తా, జూలై 23:** మాడుగుల నియోజకవర్గంలో శుక్రవారం జరిగే పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) వినతుల స్వీకరణ కార్యక్రమం రద్దు అయినట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మెగా పేరెంట్స్ టీచర్ 4.0 జరగబోవు సమావేశం నకు జిల్లా కలెక్టర్ సందర్శించనున్నారు. సదరు కార్యక్రమంనకు అధికార యంత్రాంగం హాజరు కావలసి ఉన్నందున మాడుగుల నియోజక వర్గం కె.కోటపాడు లో 24 వ తేదీన ఒక నెల-ఒకనియోజక వర్గం నాలుగు సందర్శనలు జరగాల్సిన (పీజీఆర్ఎస్) ను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చేవారం యథావిధిగా పీజీఆర్ఎస్ ఉంటుందని కలెక్టర్ ప్రకటనలో స్పష్టం చేశారు.

# కృష్టావతారంలో దర్శనమిచ్చిన జగన్నాథ స్వామి.



**అనకాపల్లి, పెన్ సత్తా, జులై 23**: గవరపాలెం అగ్గిమర్రిచెట్టు వద్ద కొలువైన సుభద్ర, బలభద్ర, సమేత జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవ భాగంగా గూడ్స్ రోడ్ వద్ద ఉన్న ఇంద్రజ్యుమమ్మ హాలు వద్ద కొలువైన సుభద్ర, బరభద్ర జగన్నాథ స్వామి గురువారం భక్తులకు కృష్టావతారంలో దర్శనమిచ్చారు.
ఆలయ మండపంలో కాశీ విశ్వేశ్వర దేవస్థానం భక్తి బృందం వారిచే పారాయణం, శివ కేశవ అన్నమయ్య కోలాటం వారిచే కోలాటం, భాగవత శిరీష రాణి శిష్య బృందంచే జానపద నృత్యం, భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం ఆలయ చైర్మన్ దాడి బుజ్జి, ఆలయ కార్య నిర్వహణ అధికారి కె చంద్రతేజ, ఆలయ కమిటీ ధర్మకర్తలు. బుద్ధ ఆదిలక్ష్మి, యల్లబిల్లి ధనలక్ష్మి, కాండ్రేగుల మహాలక్ష్మి, పేకేటి తులసి, భగాతా కోటేశ్వరరావు, యండపల్లి చంద్రశేఖర్, మంగళపల్లి వివి సుబ్రహ్మణ్యం,బోడ్డేడ వెంకట చలపతిరావు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరైతు పంటల భీమా చేయుంచు కోవాలి వియ్యపు చిన్నా.



**పరవాడ, పెన్ సత్తా, జులై 23:** మండలం లోని రావాడ పంచాయతీ రావాడ కోనప్ప చెరువు పొలం వద్ద (పీఎంఎఫ్బివై) ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకంలో భాగంగా వరి సాగు చేస్తున్న రైటీలు పంట బీమా కొరకు అవగాహన సదస్సులో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్నా ముఖ్య అతిథిగా విచ్చేసి రైతులకు ప్రతీ ఒక్క రైతు బీమా కట్టుకోవాలని సూచించారు. ఎప్పుడైనా పంట నష్టం జరిగితే రైతుకు నష్టం లేకుండా ప్రభుత్వం ఒక మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టింది అని వియ్యపు చిన్నా రైతులుకు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్సి అగ్రికల్చర్ అధికారి విజేత రైతులు ను ఉద్దేశించి పలు సూచనలు, సలహాలు ఇస్తూ రైతులకు ఎంతగానో ఉపయోగ పడే కార్యక్రమం ఇది అని తెలియచేశారు. దీనికోసం రైతులు ఆధార్,

పట్టా పాసు పుస్తకం, 1 బి, బ్యాంకు ఖాతా పుస్తకం, ఆధార్ ఓటీపీ వచ్చే ఫోన్, లతో మీసేవ కేంద్రంలో (సిఎస్సి సెంటర్) సంప్రదించగలరు. మీసేవ కేంద్రంలో సెల్ఫ్ డిక్లరేషన్ పామ్ పై సాగును ధృవీకరిస్తూ రైతు సంతకం చేయాలి. ఎకరా వరికి ప్రభుత్వ రాయితీ పోను భీమా ప్రీమియం 84 రూ, భీమా గరిష్ట వర్తింపు 42,492 రూ, వరికి గ్రామం యూనిట్ గా పంటల భీమా వర్తిస్తుంది అని విజేత తెలియచేశారు. పరవాడ మండలం వ్యవసాయ అధికారి రమాదేవి మాట్లాడుతూ బ్యాంకులో పంట రుణం తీసుకున్న సందర్భంలో, ఏ పంట కొరకు రుణం తీసుకుంటారో ఆ పంటకు భీమా ప్రీమియం మినహాయించ బడుతుందన్నారు. విడిగా మరోసారి భీమా చేయించవలసిన అవసరం లేదు అని తెలిపారు. వరి భీమా ప్రీమియం చెల్లింపుకు ఆఖరి తేదీ 15.08.2026

ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అంత అనుకూలంగా లేనందున, పంటల భీమా పథకాన్ని రైతులందరూ వినియోగించు కోగలరని వ్యవసాయ శాఖ అధికారి రమాదేవి రైతులు ను ఉద్దేసించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ సచివాలయం అసిస్టెంట్ అనిత, మొటూరు రాజు, కావలి రమణ, పైల శ్రీను, మొటూరు సత్తిబాబు, కావలి అప్పలరాజు, మొటూరు రమేష్, మొటూరు త్రినాధ్, మొటూరు వెంకట రమణ,రఘుపోతల రాము బొట్ట సన్నిబాబు ,మోటూరు రాము, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల కనీస జాగ్రత్తలు పాటించాలి

ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ రఘు




**నక్కపల్లి, పెన్ సత్తా,జూలై 23:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ కనీసం జాగ్రత్తలు పాటించాలని వేంపాడు ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ రఘు సూచించారు. గురువారం నక్కపల్లి మండలం రేబాక గూడుపమ్మతల్లి ఆలయం వద్ద ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరాన్ని నిర్వహించారు. రోగులకు పలు ఆరోగ్య సలహాలిచ్చారు. వర్షాలు కురిసే సమయంలో కూలింగ్ వాటర్, కూల్ డ్రింక్స్, ఐస్క్రీములు పిల్లలకు ఇవ్వకూడదన్నారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. వేంపాడు ఆయర్వేద ఆస్పత్రిలో అన్ని రోగాలకు మందులు అందుబాటులో వున్నాయని ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు సైడ్ ఎఫెక్ట్స్ లేని వైద్యం ఆయుర్వేదమన్నారుఈ శిబిరంలో సుమారు 150 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ ఫార్మసిస్ట్ భీశెట్టి రామకృష్ణ, యోగా టీచర్లు డీఎస్వీ సాయి, రాంబాబు, రేబాకకు చెందిన సాదిరెడ్డి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయం చింతమనేని



**దుగ్గిరాల, పెన్ సత్తా, జులై 23:** క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రతి రోజు నిర్వహిస్తున్న నిత్య ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా ఉదయం పలు గ్రామాల నుంచి విచ్చేసిన ప్రజల నుంచి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వినతులు స్వీకరించి సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా పలువురు కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని మర్యాద పూర్వకంగా కలిసి పలు ఆహ్వాన పత్రికలను, పుష్ప గుచ్ఛాలను అందించారు. అనంతరం పెదవేగి మండలం కవ్వగుంట గ్రామానికి చెందిన మద్దాల వెంకమ్మ కి రూ .33,292, కాజ సునీత కి రూ . 80,595, కొప్పాక గ్రామానికి చెందిన సారిక వెంకటేశ్వరావు కి రూ.38,147 విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే చింతమనేని అందజేశారు.

# ప్రధాని మోదీ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి లోకేష్.



అన్ని శాఖల సమన్వయంతో భోగాపురం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయండి.

ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్ల పై మంత్రుల సంఘం సమీక్ష.

**ఉండవల్లి, పెన్ సత్తా, జులై 23:** విజయనగరం జిల్లా భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ఆగష్టు 1 వ తేదీన రాష్ట్రానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాక నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మంత్రుల సంఘం అధికారులను ఆదేశించింది. ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్ల పై ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ నేతృత్వం లోని మంత్రుల సంఘం అధికారులతో సమీక్ష నిర్వహించింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాట్ల గురించి తీసుకుంటున్న చర్యల పై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బహిరంగ సభా ప్రాంగణం, వేదిక, భద్రత, వివిధ గ్యాలరీలు, గ్రీన్ రూమ్స్, జనసమీకరణ, పార్కింగ్, రవాణా, భోజనం, తాగునీరు, పారిశుద్ధ్యం ఏర్పాట్ల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రుల సంఘం పలు సూచనలు చేసింది. ప్రధాని మోదీ రాక నేపథ్యంలో విద్యార్థినులతో పెద్దఎత్తున థింసా నృత్య ప్రదర్శనను ఏర్పాటు చేయనున్నారు. అరకు కాఫీ విశిష్టతను తెలిపేలా స్టాల్ ఏర్పాటు పైనా సమావేశంలో చర్చించారు. అన్ని శాఖల సమన్వయంతో అల్లూరి సీతారామరాజు విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రుల సంఘం అధికారులను ఆదేశించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు డోలా బాలవీరాంజనేయ స్వామి, సత్యకుమార్ యాదవ్, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, ప్రధానమంత్రి పర్యటన నోడల్ అధికారి ఎంటీ కృష్ణబాబుతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో రాష్ట్రానికి రూ.29.30లక్షల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమల రాక.

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చిత్తశుద్ధితో అమలు చేయాలి.

పరిశ్రమల గ్రౌండింగ్‌లో ప్రతినెలా పురోగతి కన్పించాలి

20 లక్షల ఉద్యోగాల కల్పన పై మంత్రుల బృంద సమావేశంలో మంత్రి లోకేష్ దిశానిర్దేశం.



**అమరావతి, జులై 23:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఇప్పటి వరకు రూ.29,30,357 కోట్ల పెట్టుబడులతో 1037 పరిశ్రమలు ముందుకు వచ్చాయి. వీటిద్వారా 24,66,165 మంది యువతకు ఉద్యోగావకాశాలు లభించే అవకాశం ఉంది. ప్రతి ప్రాజెక్టును ఎప్పటి కప్పుడు ట్రాక్ చేస్తూ త్వరితగతిన గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన పై ఏర్పాటైన మంత్రుల బృందం సమావేశం మంత్రి లోకేష్ అధ్యక్షతన ఉండవల్లిలో జరిగింది. సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ పరిశ్రమలకు భూకేటాయింపులు, అనుమతులు, ప్రోత్సాహకాల విషయంలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రతినెలా నిర్వహించే సమీక్షలో పురోగతి కన్పించాలని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక సంస్థలు ఏపీని ఎంచుకోవడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానమే ప్రధాన కారణం. దీనిని ప్రతి అధికారి చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆదేశించారు. నవంబర్ లో విశాఖపట్నంలో నిర్వహించే పార్టనర్ షిప్ సమ్మిట్ లో మరిన్ని పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో కొత్తగా వచ్చే పరిశ్రమలకు పెద్దఎత్తున పునరుత్పాదక ఇంధనం అవసరం, రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేయాలని కోరారు. నిర్ణీత సమయంలో గ్రౌండ్ చేసిన ఎంఎస్ఎంఇలకు ప్రోత్సాహకాలు అందించేలా ఆటోమేటిక్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. గత రెండేళ్లలో 1,20,897 ఎంఎస్ఎంఇలకు ప్రోత్సాహకాలు అందజేసినట్లు అధికారులు తెలిపారు. యువతకు ఎక్కువ ఉద్యోగావకాశాలు కల్పించే ఎంఎస్ఎంఇ యూనిట్ల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగూరి నారాయణ, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వంటావార్పుతో దస్తావేజు లేఖర్ల నిరసన.



నాల్గవ రోజుకు చేరిన పెన్ డౌన్

**నక్కపల్లి, పెన్ సత్తా,జూలై 22 :** జీవో నెంబర్ 396ను వ్యతిరేకిస్తూ దస్తావేజు లేఖరులు చేపట్టిన నిరవధిక సమ్మెలో గురువారం వంటావార్పుతో వినూత్న నిరసన తెలియజేశారు.జీవో నెంబర్ 396 కు వ్యతిరేకంగా చేస్తున్న దస్తావేజు లేఖరుల పెన్ డౌన్నిరసన నాలుగవ రోజుకు చేరింది. ఈ కార్యక్రమానికి స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదని దీనివల్ల దస్తావేజు లేఖర్లు తమ వృత్తిని కోల్పోయి వీధిన పడతారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది దస్తావేజు లేఖర్ల కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని రానున్న రోజుల్లో మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. తక్షణం జీవో నెంబర్ 396 ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా దీక్ష శిబిరం వద్ద తమ వృత్తి భద్రతను కాపాడాలి అంటూ వంట వార్పుతో నిరసన తెలియజేశారు. జీవో నెంబర్ 396 రద్దు చేయాలని , పి పి పి విధానాల్లో దస్తావేజులు రిజిస్ట్రేషన్ జరగడం వలన తమ వృత్తిని కోల్పోయి వీధిని పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షుడు కొంగర చిన కృష్ణమూర్తి, అధ్యక్షుడు దాతారం మురళీకృష్ణ, కార్యదర్శి బత్తుల శ్రీను, ఉపాధ్యక్షుడు ఎన్ వి రమణ, ట్రెజరర్ లోవరత్నం, సహాయ కార్యదర్శి డిఎంపి కుమార్, రాంబాబు, సూర్యనారాయణ, బొంతు రాజు, రమేషు ,గోవిందు, వరహాలు, శేఖర్, నూకరాజు, త్రినాధ్, ముద్ద బాబ్జి, నవీన్ ,హేమంత్, లక్ష్మి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# సీతంపాలెం గ్రామానికి రాకపోకలకు అంతరాయం కలిగించవద్దు

పోలవరం కాలవ పై వంతెన పూర్తయ్యే వరకు మట్టి రోడ్డు తొలగించొద్దు

అధికారులకు సీతంపాలెం గ్రామస్తుల వినతి



**నక్కపల్లి, పెన్ సత్తా జూలై 23 :**

పోలవరం ఎడమ ప్రధాన కాలువ పై వంతెన నిర్మాణం పూర్తయ్యే వరకు మట్టి రోడ్డు తొలగించి సీతంపాలెం గ్రామానికి రాకపోకలకు ఆటంకం కలిగించవద్దని గ్రామస్తులు కోరారు. గురువారం సీతంపాలెం వద్ద పోలవరం ఎడమ కాలువ 6ఏ నిర్మాణపు పనులు చేపడుతున్నారు. ఈ పనులను పరిశీలించేందుకు వచ్చిన డి ఈ హరి ప్రసాద్, ఏఈ సతీష్ తో గ్రామ పెద్దలు చర్చించారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ మాట్లాడుతూ పోలవరం కాలువ కోసం రెండు దశాబ్దాల కిందట తమ విలువైన భూములను అతి తక్కువ ధరకు ఇచ్చామని, పోలవరం కాలువ పనులకు తాము వ్యతిరేకం కాదని, కాకపోతే తమకు రహదారి మార్గం లేకుండా. పనులు చేయకూడదని కోరారు. ప్రస్తుతం సీతంపాలెం గ్రామం వద్ద పోలవరం కాలువ పనులు జరుగుతున్న చోట గ్రామస్తుల రాకపోకలకు వున్న మార్గాన్ని కాలువ కోసం తవ్వేస్తామని అధికారులు చెప్పడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. పెదబోదిగల్లం గ్రామం మీదుగా రాకపోకలు సాగించాలని అధికారులు చెప్పిన అందుకు సీతంపాలెం గ్రామస్తులు అంగీకరించలేదు. తమ గ్రామంతో పాటు రేబాక, తిరుపతిపాలెం, రేవెళ్లు, వెదుళ్లపాలెం, సీతంపాలెం, సిహెచ్ బి అగ్రహారం, నక్కపల్లి పరిసర గ్రామాల ప్రజలు ఈ రోడ్డుపైనే రాకపోకలు సాగిస్తుంటారని అధికారులకు తెలియజేశారు. పోలవరం కాలువపై వంతెన నిర్మాణం పూర్తి అయ్యి తమ గ్రామానికి రాకపోకలకు సదుపాయం కల్పించిన తర్వాతే ప్రస్తుతం ఉన్న మట్టి రోడ్డును తొలగించాలని అధికారులకు వివరించారు. దీంతో డి ఈ హరి ప్రసాద్ మాట్లాడుతూ తమ సమస్యను వినతిపత్రం ద్వారా అందిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోగ్రామ పెద్దలు గొర్ల గోవింద్, గొనగాల రామకృష్ణ ప్రసాదుల సింహాద్రి, ఈగల గూడుపురాజు, బొట్టాకాసులు, గొగనాల బాబ్లీ, అప్పలరాజు తదితరులు ఉన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాలకు ఆర్థిక సహాయం ఏది ?.






మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి

**ధర్మవరం,జూలై 23 (పెన్ సత్తా):**రెండు సంవత్సరాల చంద్రబాబు పరిపాలనలో ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాలకు ఎటువంటి ఆర్థిక సహాయం అందకపోవడం దారుణం అని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎన్డీఏ ప్రభుత్వానికి పరిపాలనకు నిరసనగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వందలాదిమంది చేనేత కార్మికులు, చేనేత నాయకులు, వైయస్సార్సీపీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం నేతన్న విగ్రహం వద్ద వారు నివాళులు అర్పిస్తూ, ఆర్డీవో కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం ఆర్డీవో కార్యాలయ అడ్మిన్ ఆఫీసర్ ఖతి జూన్ కుప్రా కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ,నేతన్న నేస్తం పథకం మూడేళ్ల నిధులు వెంటనే విడుదల చేయాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాన్ని ప్రజలు గమనిస్తున్నారని వారు తెలిపారు. నేతన్న నేస్తంపై నిర్లక్ష్యం వహించడం సరికాదని తెలిపారు. ఫలితంగా 40 శాతం పెరిగిన ముడి సరుకు (వార్పు,రేశము,జెర్రీ) ధరలు పెరగడంతో రోజు కూలి రాకపోవడంతో చేనేత కార్మికులు విధిలేని పరిస్థితిలో అప్పులు చేసి తీవ్ర ఆవేదన చెందుతున్నారని తెలిపారు.వృత్తిని వదులుకోలేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి కూలీలుగా మారడం ఎంతవరకు సమంజసమని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.నేటి పరిస్థితి చూస్తూ ఉంటే ప్రభుత్వం త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు నేతన్న నేస్తం పథకం పేరు మార్చి ఈ ఏడాది 25వేల రూపాయలు ఒక్కొక్క కుటుంబానికి అందిస్తామని ప్రకటనలకే పరిమితమైందని వారు దుయ్యబట్టారు. తాను 37 రోజులపాటు నిరాహార దీక్షలు చేపట్టడం జరిగిందని వారు గుర్తు చేశారు.చేనేత సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్ జగన్ రెడ్డి ప్రతిపక్ష హోదాలో తాము అధికారంలోకి వస్తే రాయితీని రెండు వేలకు పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే జగనన్న పుట్టినరోజు కానుకగా చేనేతలకు అందించారని తెలిపారు.అంతేగాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2019కి ముందు ఆత్మహత్య చేసుకున్న 52 చేనేత కుటుంబాలకు జగన్ మోహన్ రెడ్డి ఐదు లక్షల సహాయాన్ని అందించిన ఘనత వైఎస్ జగన్ కె దక్కిందన్నారు. అంతేకాకుండా చేనేతల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు భవిష్యత్తులో కూడా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,మాజీ కౌన్సిలర్లు,వైస్ చైర్మన్లు పాల్గొన్నారు.

## శ్రీ భూ సమేత అభయ వెంకటేశ్వర స్వామివారి గిరిప్రదక్షిణకు అన్ని ఏర్పాట్లు పూర్తి.

ఆలయ కమిటీ చైర్మన్ బుగిడి రామగోవిందరావు.



**పెన్ సత్తా,జూలై 22 :**మండలం, ఈ.పి. బోనంగి సంజీవని కొండపై కొలువై ఉన్న శ్రీ భూసమేత శ్రీ అభయ వెంకటేశ్వర స్వామివారి గిరిప్రదక్షిణ మహోత్సవం ఈ నెల 25న శనివారం సాయంత్రం నాలుగు గంటలకు అత్యంత వైభవంగా జరగనున్నది. ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ బుగ్గిడి రామగోవిందరావు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ గిరిప్రదక్షిణ మహోత్సవానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్వామివారి పాదాల వద్ద నుండి ప్రారంభమై, గౌతు లచ్చన్న నగర్, పోలీస్ స్టేషన్,
ఎమ్మార్వో ఆఫీస్ జంక్షన్, ఇండస్ట్రియల్ పార్క్ బైక్ ట్రాక్, ఈ.పి. బోనంగి కాలనీ మీదుగా తిరిగి స్వామివారి పాదాల వరకు గిరిప్రదక్షిణ సాగుతుందని తెలిపారు. గిరిప్రదక్షిణ పూర్తి చేసుకుని వచ్చిన భక్తులందరికీ శ్రీ భూ సమేత అభయ వెంకటేశ్వర స్వామివారి దివ్య దర్శన భాగ్యం కల్పిస్తామని చెప్పారు. ఈ పావనమైన గిరిప్రదక్షిణ మహోత్సవంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మధ్య మార్గంలో మజ్జిగ ప్యాకెట్లు వాటర్ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయని, మరియు ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నట్లయితే శ్రీ ఆధ్య హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. 25వతేదీ శనివారం సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారిని దర్శించుకుని అభయ వెంకన్న దివ్య కృపాకటాక్షాలు
పొందాలని ఆలయ కమిటీ చైర్మన్ రామగోవిందరావు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు లాలం అప్పలనాయుడు, మేడిశెట్టి బాలాజీ నాయుడు, సత్యనారాయణ, ధనరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆజాద్,తిలక్ సేవలు భారత స్వాతంత్ర సంగ్రామ చరిత్రకు గర్వకారణం.




కళ్యాణి స్కూల్ ప్రిన్సిపాల్ బిందు.మాధవి.

**కవిటి పెన్ సత్తా,జూలై 22 :**భారత స్వతంత్ర ఉద్యమంలో ఎనలేని కృషిచేసిన చంద్రశేఖర్ ఆజాద్,బాలగంగాధర్ తిలక్ ఆశయాలను కొనసాగించాలని,విద్యార్థి దశ నుంచే మహనీయుల సూచనలు బోధనలు అనుసరించాలని కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ బిందు.మాధవి అన్నారు.గురువారం ఉదయం బాలగంగాధర్ తిలక్,ఆజాద్ చంద్రశేఖర్ జయంతి సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఏవో రాణి జ్యోతి ప్రజ్వలన చేయగా,బిందు మాధవి పూలమాల అలంకరణ చేశారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపల్ మరియు ఏవో రాణి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి బాల్యం నుంచే మహనీయుల ఆశయాలు తెలుసుకోవాలని అన్నారు. భారత స్వతంత్ర ఉద్యమంలో సాయుధ పోరాటం చేసి అమరులైన వ్యక్తి చంద్రశేఖర్ ఆజాద్ అని,"స్వరాజ్యం నా జన్మ హక్కు" అంటూ స్వదేశీ, హోమ్ రూల్ వంటి ఉద్యమాలలో కీలక పాత్ర పోషించి జాతీయ ఉద్యమ పితామహుడుగా పేరుపొందిన వ్యక్తి బాలగంగాధర్ తిలక్ అని విద్యార్థులకు తెలియజేశారు.చంద్రశేఖర్ ఆజాద్ మరియు బాలగంగాధర్ తిలక్ భారత స్వాతంత్ర సంగ్రామ చరిత్రకు గర్వకారణమని పేర్కొన్నారు.అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు వారి చిత్రపటాల వద్ద రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవి కొండపై గ్రావెల్ దోపిడీ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం.

తాజా మాజీ సర్పంచ్ బొద్దపు శ్రీను కాసులు.



**పరవాడ పెన్ సత్తా,జూలై 22 :** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం, ఈబోనింగి రెవెన్యూ పరిధిలో ఉన్న దేవి కొండను కొల్లగొట్టి రూ"30 కోట్లు దోపిడీ చేశానని దారుణమైన ఆరోపణలు చేస్తూ ఓ దినపత్రికలో రాసిన కథనాలు పూర్తి అవాస్తవం అని ఈ బోనంగి తాజా మాజీ సర్పంచ్, జనసేన పార్టీ మండల
అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు కాసులు గురువారం నిర్వహించిన పత్రిక సమావేశంలో ఖండించారు. తాను 30 కోట్ల
రూపాయల మేర అక్రమ గని తవ్వకాలు (క్వారీ) జరిపి గ్రామాలను దోచుకున్నట్లు వచ్చిన కథనం పూర్తిగా అబద్ధమని, దానిపై స్పష్టత ఇవ్వడానికే ఈ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

15 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నడూ అక్రమానికి పాల్పడలేదు:

శ్రీనివాసరావు మాట్లాడుతూ, "నేను గత 15 సంవత్సరాలుగా రాజకీయాల్లో మా నాన్న మరియు నేను ఉన్నామని నీ . ఇప్పటివరకు ఎటువంటి అక్రమ సంపాదనకు పాల్పడలేదు, భవిష్యత్తులోనూ అలాంటి పనులు చేయను. అది నా స్వభావం కాదు. మా నాన్న నుంచి నేర్చుకున్న మార్గం కష్టపడి వ్యాపారం చేసుకొని నిజాయితీగా బతకడమే తప్ప, ప్రజల సొమ్ము దోచుకోవడం కాదు. మా కుటుంబ సంప్రదాయం కూడా అదే" అని స్పష్టం చేశారు. తన ఫోటోలతో పాటు కథనంలో చూపించిన క్వారీ ఫోటోపై ఆయన వివరణ ఇచ్చారు. "ఆ క్వారీ 2024 సంవత్సరానికి ముందు 'బుడి ముత్యాలు కుమారుడు బుడి వెంకటేష్' మైనింగ్ ప్రారంభించడం జరిగింది. ఏపీ ఐఐసీ వారు సైట్ లెవలింగ్ కోసం ఆయనకు కాంట్రాక్ట్ ఇవ్వగా, ఆయన మైనింగ్ పర్మిషన్ తెచ్చుకుని 2024-25లో కూడా సగం వరకు తవ్వకాలు కొనసాగించారు. ఆ తవ్వకాలకు, ఆయన వ్యవహారాలకు నాకు ఎటువంటి సంబంధం లేదు. నేనా క్వారీని తవ్వలేదు" అని ఆయన వివరించారు. ఈ కథనాన్ని రాసిన వారు సరైన విచారణ చేసి ఉండాలని,

## మన డబ్బులు - మన లెక్కలు అవగాహన ర్యాలీ.



**ఇచ్చాపురం పెన్ సత్తా,జూలై 22** ::ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో మన డబ్బులు మన లెక్కలు అవగాహన కార్యక్రమము మరియు ర్యాలీ ఇచ్చాపురం మున్సిపాలిటీ పరిధి 22వ వార్డులో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కౌన్సిలర్ కాళ్ల.దిలీప్ పాల్గొన్నారు. ఆయన సంఘ సభ్యులును ఉద్దేశించి మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, మహిళల ఆర్థిక భరోసా మరియు అభ్యున్నతే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు.ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో ఆర్పి రమణమ్మ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఫసల్ బీమా యోజనకు రైతుల నుంచి విశేష స్పందన





- ఆగస్టు 15లోగా నమోదు చేసుకోవాలి

**యలమంచిలి పెన్ సత్తా,జూలై 22 :**మండలంలోని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం పట్ల రైతుల నుంచి మంచి స్పందన వస్తోందని వ్యవసాయ సహాయ సంచాలకులు, జిల్లా రిసోర్స్ సెంటర్ అధికారి శ్రీధర్ తెలిపారు. మండలంలో వరి సాగు చేస్తున్న ప్రతి రైతూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. మండలంలోని రైతులందరూ సాధ్యమైనంత త్వరగా, ఆగస్టు 15వ తేదీ లోపు పంటల బీమా కోసం నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు ఎకరాకు కేవలం 84 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే సరిపోతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు లేదా ఎటువంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా పంట నష్టపోతే, రెవెన్యూ గ్రామాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి రైతులందరికీ ఈ బీమా ద్వారా పరిహారం అందుతుందని వివరించారు. రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా పుస్తకం, ఆధార్ కార్డు, స్వీయ ధృవీకరణ పత్రాలతో సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్లు లేదా రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ద్వారా బీమా నమోదు చేసుకోవచ్చని శ్రీధర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పై ఎంపీడీవో కి ప్రత్యేక అధికారి కి వినతిపత్రం ఇచ్చిన నేతలు

**నక్కపల్లి పెన్ సత్తా,జూలై 22 :** ఎస్.రాయవరం మండలం, ధర్మవరం అగ్రహారం గ్రామానికి చెందిన నాయకులు గురువారం, ఎస్.రాయవరం ఎంపీడీవో మీనాకుమారి కి, ధర్మవరం అగ్రహారం గ్రామం ప్రత్యేక అధికారి సతీష్ కి గ్రామంలో ఉన్న సమస్యలతో వినతి పత్రం ఇచ్చారు.ధర్మవరం అగ్రహారం గ్రామానికి చెందిన వారు అనారోగ్యం తో కానీ, ప్రమాదవశాత్తు కానీ బయట ప్రాంతాలలో మరణిస్తే వారి మృతదేహాలు ఉంచడానికి ధర్మవరం అగ్రహారం స్మశాన వాటికలో షెడ్డు లేకపోవడం చేతన ఆ మృతదేహాన్ని రోడ్డు పైన ఉంచడం జరుగుతుంది దీని కారణంగా మరణించిన వారి కుటుంబ సభ్యులు, వారి బంధువులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు కావున వారి ఇబ్బందులు గమనించి మృతదేహాన్ని ఉంచడానికి షెడ్డు నిర్మించాలని కోరారు.. దహన సంస్కారాలు అనంతరం స్నానం చేయడానికి ఎటువంటి వాటర్ సౌకర్యం లేదు కావున స్నానాలు చేయడానికి వాటర్ ట్యాంక్ నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.. ధర్మవరం అగ్రహారం గ్రామంలో 2007 సంవత్సరం లో ఇచ్చిన ఇందిరమ్మ కాలనీ లో నివశిస్తున్న ప్రజలకు ఎటువంటి సౌకర్యాలు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారునీ, వెంటనే ఆ కాలనీలో రోడ్డు, విద్యుత్, మంచినీరు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది. ఈ సమస్యల పై ఎంపీడీవో, ధర్మవరం అగ్రహారం గ్రామం ప్రత్యేక అధికారి స్పందిస్తూ ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, వైయస్ఆర్ సీపీ గ్రామ అధ్యక్షులు కర్రి శీనిబాబు, నాయకులుపి.శ్రీనివాసరావు,ఏ.అంజి,పి.సాయి కుమార్, ఎస్.సాయి,బి.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# హిట్లర్ పుట్టిన ఇల్లు ఇకపై పోలీస్ స్టేషన్

జర్మన్ నియంత, లక్షలాది మంది మరణానికి కారణమైన అడాల్ఫ్ హిట్లర్ పుట్టిన ఇంటిని ఆస్ట్రియా ప్రభుత్వం పోలీస్ స్టేషన్‌గా మార్చింది. నయా-నాజీలకు, తీవ్రవాద భావజాలం ఉన్నవారికి ఈ భవనం ఒక పుణ్యక్షేత్రంగా మారకుండా నిరోధించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. సుదీర్ఘకాలం పాటు కొనసాగిన వివాదాలకు ముగింపు పలుకుతూ, పునరుద్ధరించిన ఈ భవనాన్ని జూలై 22న అధికారికంగా ప్రారంభించారు. ఆస్ట్రియాలోని బ్రానో అమ్ ఇన్ పట్టణంలో, జర్మనీ సరిహద్దుకు సమీపంలో ఉన్న ఈ ఇంట్లో హిట్లర్ 1889లో జన్మించాడు. అయితే, అతను ఇక్కడ కొద్ది కాలం మాత్రమే నివసించాడు. నాజీల పాలనలో ఈ భవనాన్ని ఒక స్మారక చిహ్నంగా, ఆర్ట్ మ్యూజియంగా మార్చారు. నాజీల పతనం తర్వాత, ఈ భవనం నయా-నాజీలకు ఆకర్షణ కేంద్రంగా మారింది. ఏటా హిట్లర్ పుట్టినరోజున ఇక్కడికి వచ్చి నివాళులర్పించడం వివాదాలకు దారితీసింది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం, ఆస్ట్రియా ప్రభుత్వం 2017లో ఈ భవనాన్ని చట్టపరంగా బలవంతంగా స్వాధీనం చేసుకుంది. అనంతరం, సుమారు 20 మిలియన్ యూరోలకు పైగా భారీ వ్యయంతో దీనిని పునరుద్ధరించి, పోలీస్ స్టేషన్‌గా మార్చింది. భవనం ముందు ఇప్పుడు కేవలం 'పోలీస్' అనే బోర్డు మాత్రమే కనిపిస్తుంది. హిట్లర్‌కు సంబంధించిన ఎలాంటి ఆనవాళ్లు లేకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంది. అయితే, భవనం బయట గతంలోనే ఏర్పాటు చేసిన 'మరోసారి ఫాసిజం వద్దు' అని రాసి ఉన్న స్మారక శిలను మాత్రం అలాగే ఉంచారు. ప్రభుత్వ నిర్ణయంపై స్థానిక అధికారులు, ప్రజల నుంచి ఎక్కువగా మద్దతు లభిస్తోంది. దీనివల్ల ఈ ప్రాంతంలో వివాదాలు




సమసిపోతాయని, ప్రశాంతత నెలకొంటుందని వారు ఆశిస్తున్నారు. అయితే, ఈ నిర్ణయంపై విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. హోలోకాస్ట్ (యూదులపై సాగించిన దారుణ మారణహోమం) బాధితుల సంఘమైన 'మౌతాసెన్ కమిటీ' వంటి సంస్థలు ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. చరిత్రను గుర్తుచేసుకుని, భవిష్యత్ తరాలకు దాని తీవ్రతను తెలియజేయడానికి బదులుగా, దానిని పూర్తిగా మరుగునపరిచే ప్రయత్నం జరుగుతోందని వారు ఆరోపిస్తున్నారు. పోలీస్ స్టేషన్‌కు బదులుగా ఈ భవనాన్ని ఒక చారిత్రక మ్యూజియం లేదా విద్యా కేంద్రంగా మార్చి ఉంటే బాగుండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ చర్య ద్వారా, వివాదాస్పద చారిత్రక ప్రదేశాలను రోజువారీ వినియోగంలోకి తేవడం ద్వారా వాటి ప్రాధాన్యతను తగ్గించాలన్న ఆస్ట్రియా వ్యూహం స్పష్టమవుతోంది.

# జంతర్ మంతర్‌కు వేలాది మంది.. ఇది వాంగ్‌చుక్, దిప్కే వల్ల కాదు

**న్యూఢిల్లీ:** జంతర్ మంతర్ వద్ద గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న నిరసనలకు వేలాది మంది తరలివస్తున్నారు. ఈ ఆందోళనలకు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజిత్ దిప్కే నేతృత్వం వహిస్తుండగా, లడఖ్‌కు చెందిన పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ నిరవధిక నిరాహారదీక్ష చేపట్టడంతో ఈ ఉద్యమానికి జాతీయ స్థాయిలో ప్రాధాన్యం లభించింది. అయితే, ఇంతమంది జనం స్వచ్ఛందంగా తరలివస్తుండటానికి అసలు కారణం ఈ ఇద్దరు నేతల ఆకర్షణ మాత్రమే కాదని, 2026 నీట్ యూజీ పేపర్ లీక్, సీబీఎస్ఈ ఆన్-స్క్రీన్ మార్కింగ్ అవకతవకల పట్ల విద్యార్థులు, తల్లిదండ్రుల్లో పేరుకుపోయిన తీవ్ర ఆగ్రహమేనని క్షేత్రస్థాయి పరిశీలనలు చెబుతున్నాయి. పరీక్ష ఒత్తిడితో తోబుట్టువులను, స్నేహితులను కోల్పోయిన అనేకమంది యువకులు, పాఠశాల విద్యార్థులు సైతం తల్లిదండ్రులకు తెలియకుండా ఇక్కడికి చేరుకుంటున్నారు.

జంతర్ మంతర్‌కు ఇప్పుడు వేలాదిగా చేరుతున్న వారిని నడిపిస్తున్నది ఒక్క నాయకుడు కాదని విశ్లేషకులు చెబుతున్నారు. లాఠీచార్జి, బాష్పవాయు ప్రయోగం తర్వాత విద్యార్థులు, యువతలో ఆగ్రహం మరింత పెరిగిందని అంటున్నారు. అదే దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఢిల్లీకి రావడానికి కారణమైందని పేర్కొంటున్నారు. అందుకే ఈ ఉద్యమం వ్యక్తుల చుట్టూ కాకుండా ప్రజల ఆవేదన చుట్టూ విస్తరిస్తోందని వివరిస్తున్నారు.

**ఇలా మొదలైంది**

సీజేపీ ఆధ్వర్యంలో స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఏఐఎస్ఏ వంటి విద్యార్థి సంఘాలు 2026 జూన్ 6 నుంచి జంతర్ మంతర్ వద్ద నిరసనలు కొనసాగిస్తున్నాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పేపర్ లీక్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల



కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని, శాంతియుత నిరసనకారులపై బలప్రయోగం ఆపాలని వారు డిమాండ్ చేస్తున్నారు. జూన్ 28న వాంగ్‌చుక్ దీక్ష ప్రారంభించగా, జులై మధ్యలో బారికేడ్లు తొలగించి, ఆయనను బలవంతంగా ఆసుపత్రికి తరలించడం, దిప్కేపై సిరా దాడి ఘటన మీడియా దృష్టిని మరింత పెంచాయి.

జులై 20న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజు 'సంసద్ చలో' పేరిట వేలాది మంది నిరసనకారులు పార్లమెంట్ వైపు కవాతు చేపట్టగా, భద్రతా బారికేడ్లను దాటే యత్నం చేయడంతో పోలీసులు లాఠీచార్జి, బాష్పవాయువు ప్రయోగించారు. ఈ ఘర్షణల్లో నిరసనకారులు, పోలీసులు స్వల్పంగా గాయపడగా, 10-15 మందిని అదుపులోకి తీసుకున్నట్టు వర్గాలు తెలిపాయి. అయితే పోలీసులు ఎలాంటి బలప్రయోగం చేయలేదని అధికారులు తెలిపారు.

రాజకీయ పార్టీలు, ప్రతిపక్ష నేతలు ఈ ఉద్యమానికి మద్దతు ప్రకటిస్తుండగా, ప్రభుత్వం మాత్రం ఈ నిరసనలు పరీక్షల సమస్యలకు మించి రాజకీయ లక్ష్యాలతో సాగుతున్నాయని ఆరోపిస్తోంది. రానున్న రోజుల్లో ప్రభుత్వ స్పందన, వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితి, మరిన్ని విద్యార్థి బృందాల భాగస్వామ్యంపైనే ఈ ఉద్యమ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

**సామాన్యుల ఆగ్రహమే కారణం**

నీట్ పేపర్ లీక్, పరీక్షల అవకతవకల వల్ల జీవితాలు నాశనమైన సాధారణ విద్యార్థులు, కుటుంబాలే ఈ జనప్రవాహానికి నిజమైన కారణం. నాయకుల పిలుపు కంటే మించి, వ్యవస్థపై నమ్మకం కోల్పోయిన సామాన్యుల ఆగ్రహమే ఈ ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తోందని విశ్లేషకులు అంటున్నారు.

# 'సిలిండర్‌పై రూ.700కుపైగా సబ్సిడీ!'

అంతర్జాతీయ మార్కెట్‌లో ఎల్పీజీ ధరలు భారీగా పెరిగినా, దేశీయ వినియోగదారులపై భారం పడకుండా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్‌పై రూ.700కు పైగా పరోక్ష సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపింది. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా అంతర్జాతీయ ఎల్పీజీ ధరలు పెరిగినప్పటికీ, దేశంలో 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధరను అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది. లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం దేశీయ ఎల్పీజీ సిలిండర్ రిటైల్ ధర రూ.942గా కొనసాగుతోందని తెలిపారు. అయితే జూన్ 2026లో ఒక్కో సిలిండర్‌పై రూ.700కు పైగా పరోక్ష సబ్సిడీ ఉందని వివరించారు. జూలై నెలలో కూడా ఒక్కో సిలిండర్‌పై రూ.500కు పైగా పరోక్ష సబ్సిడీ కొనసాగుతోందని చెప్పారు.

**అంతర్జాతీయ ధరలు పెరిగినా ధర నియంత్రణ**

పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచ మార్కెట్‌లో ఎల్పీజీ ధరలు ఒక్కసారిగా పెరిగాయని కేంద్రం తెలిపింది. ఎల్పీజీ ధరల నిర్ణయంలో కీలకమైన సౌదీ కాంట్రాక్ట్ ప్రైస్ (సౌదీ సీపీ) ఏప్రిల్, మే నెలల్లో మెట్రిక్ టన్నుకు 780 డాలర్లకు చేరిందని జూన్‌లో 796 డాలర్లకు పెరిగిందని పేర్కొంది. ఆ అంతర్జాతీయ ధరల ప్రకారం దేశీయ మార్కెట్‌లో 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ.1,695 వరకు చేరుకునే అవకాశం ఉందని కేంద్రం అంచనా వేసింది. అయితే వినియోగదారులపై ఆ భారం పడకుండా ప్రభుత్వం ధరలను నియంత్రిస్తోందని తెలిపింది.

**ఉజ్వల లబ్ధిదారులకు మరింత ప్రయోజనం!**

ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద ఉన్న 10.5 కోట్ల మందికిపైగా వినియోగదారులకు మరింత ప్రయోజనం అందుతోందని కేంద్రం తెలిపింది. దిల్లీలో ఉజ్వల లబ్ధిదారులు ఒక్కో సిలిండర్‌కు కేవలం రూ.642 మాత్రమే చెల్లిస్తున్నారని పేర్కొంది. ఇందులో కేంద్రం అందిస్తున్న రూ.300 లక్షిత సబ్సిడీతో పాటు రూ.500కు పైగా పరోక్ష సబ్సిడీ కూడా ఉంటుందని వివరించింది. అంతర్జాతీయ ధరల ప్రభావం నేరుగా వినియోగదారులపై పడకుండా ప్రభుత్వం భరిస్తోందని తెలిపింది.

**సరఫరాలో అంతరాయం లేదు!**

పశ్చిమాసియాలో సంక్షోభం సమయంలో హార్ముజ్ జలసంధి మూసివేత వంటి పరిణామాలు ఎల్పీజీ సరఫరాపై ప్రభావం చూపే అవకాశం ఉందని కేంద్రం తెలిపింది. భారత్ తన ఎల్పీజీ అవసరాల్లో గతంలో దాదాపు 60 శాతం దిగుమతులపై ఆధారపడేదని పేర్కొంది. ఈ దిగుమతుల్లో దాదాపు 90 శాతం హార్మూజ్ జలసంధి మార్గం ద్వారా వచ్చేవని వివరించింది. అయితే సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనేందుకు దేశీయ ఉత్పత్తిని పెంచినట్లు తెలిపింది. రోజుకు 34 టీఎంటీగా ఉన్న దేశీయ ఎల్పీజీ ఉత్పత్తిని 54 టీఎంటీకి పెంచినట్లు వెల్లడించింది. అంతేకాకుండా దిగుమతుల వనరులను విస్తరించడం, నిల్వలను సమర్థంగా నిర్వహించడం, ప్రాంతాల మధ్య సరఫరాలను సర్దుబాటు చేయడం వంటి చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. మార్చి నుంచి జూన్ 2026 మధ్య కాలంలో దేశవ్యాప్తంగా 56 కోట్లకు పైగా గృహ ఎల్పీజీ సిలిండర్లు సరఫరా చేశామని, అందులో 12 కోట్లకు పైగా ఉజ్వల కుటుంబాలకు అందించినట్లు కేంద్రం తెలిపింది.

**ఎల్పీజీ కోసం వేల కోట్ల భారం**

దేశీయ ఎల్పీజీ ధరలను నియంత్రించేందుకు చమురు మార్కెటింగ్ కంపెనీలకు ప్రభుత్వం భారీగా నిధులు అందిస్తోందని వెల్లడించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.22 వేల కోట్లు చెల్లించగా.. 2025-26, 2026-27 ఆర్థిక సంవత్సరాల్లో కలిపి రూ.30 వేల కోట్లు చెల్లిస్తున్నట్లు తెలిపింది. అయితే ప్రభుత్వ రంగ చమురు సంస్థలు దేశీయ ఎల్పీజీ విక్రయాల్లో ఎదుర్కొంటున్న నష్టాలు కూడా భారీగానే ఉన్నాయని పేర్కొంది. జూన్ 30, 2026 నాటికి ఈ నష్టాలు రూ.51 వేల కోట్లకు పైగా ఉన్నట్లు వివరించింది.

**పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపుపై స్పష్టత లేదు**

మరోవైపు అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గిన నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తారా అనే ప్రశ్నకు కేంద్రం స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు ఇంకా అస్థిరంగానే ఉన్నాయని తెలిపింది. బ్రెంట్ క్రూడ్ ధర ఏప్రిల్ 30న బ్యారెల్‌కు 122.86 డాలర్లుగా ఉండగా, జూలై 2న 68.17 డాలర్లకు తగ్గిందని కేంద్రం వెల్లడించింది. అయితే జూలై 21న మళ్లీ 92.19 డాలర్లకు పెరిగిందని తెలిపింది. భారత్ తన అవసరాల్లో 88 శాతానికి పైగా ముడిచమురును దిగుమతి చేసుకుంటుందని, పశ్చిమాసియా సంక్షోభం కారణంగా మార్చి నుంచి అంతర్జాతీయ ధరలు పెరిగాయని కేంద్రం పేర్కొంది. వినియోగదారులపై భారం తగ్గించేందుకు మార్చి 2026లో పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.10 చొప్పున తగ్గించినట్లు తెలిపింది. దీనివల్ల ప్రభుత్వ ఆదాయంపై ప్రభావం పడిందని వివరించింది.

## డీఆర్‌డీఓ మరో ఘనత..

రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) మరో కీలక విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. సుదూర లక్ష్యాలను ఛేదించగల 'కుశ' క్షిపణి (రా=-చాూవీ) తొలి ప్రయోగాన్ని గురువారం విజయవంతంగా నిర్వహించింది. ఒడిశా తీరంలోని ఏపీజే అబ్దుల్ కలాం ఐలాండ్ నుంచి ఈ పరీక్షను చేపట్టినట్లు డీఆర్‌డీఓ వర్గాలు వెల్లడించాయి. గగనతలంలో అత్యంత వేగంగా, ఎత్తులో ప్రయాణించే ఎలక్ట్రానిక్ లక్ష్యాన్ని అనుకరించి ఈ పరీక్ష నిర్వహించగా, 'కుశ' క్షిపణి దానిని విజయవంతంగా అడ్డగించిందని డీఆర్‌డీఓ ఒక ప్రకటనలో తెలిపింది. యుద్ధ విమానాలు, క్షిపణులు, మానవరహిత వైమానిక వాహనాలు (ఖాూం), శత్రువులకు చెందిన భారీ విమానాలను కూడా సుదూరంలోనే నాశనం చేయగల సత్తా ఈ క్షిపణి వ్యవస్థకు ఉంది.

'ప్రాజెక్ట్ కుశ'లో భాగంగా భారత వాయుసేన, నౌకాదళం కోసం ఈ క్షిపణి వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న 80 కిలోమీటర్ల రేంజ్ ఎంఆర్-శామ్, 400 కిలోమీటర్ల రేంజ్ ఎస్-400 వ్యవస్థల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని 'కుశ' భర్తీ చేయనుంది. ఇప్పటికే వాయు రక్షణ వ్యవస్థలో ఉన్న బరాక్-8, ఎస్-400, ఆకాశ్ క్షిపణులకు ఇది అదనపు బలంగా నిలవనుంది. 'కుశ' క్షిపణి విజయవంతం కావడం భారత రక్షణ పరిశోధన రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇలాంటి అత్యాధునిక క్షిపణి వ్యవస్థలను అభివృద్ధి చేయగల సామర్థ్యం కేవలం కొన్ని దేశాలకే ఉందని గుర్తుచేశారు. ఈ విజయంతో ఇలాంటి వ్యవస్థల కోసం విదేశాలపై ఆధారపడాల్సిన అవసరం తప్పుతుందని, ఇది దేశ వాయు రక్షణ సామర్థ్యంలో ఒక పెద్ద ముందడుగు అని ఆయన పేర్కొన్నారు. ఈ క్షిపణికి సంబంధించిన రాడార్లు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సహా అన్ని భాగాలను డీఆర్‌డీఓ, దేశీయ పరిశ్రమలు కలిసి అభివృద్ధి చేశాయి. రక్షణ శాఖ కార్యదర్శి, డీఆర్‌డీఓ ఛైర్మన్ రాజేష్ కుమార్ సింగ్ ఈ ప్రయోగాన్ని పర్యవేక్షించి, శాస్త్రవేత్తల బృందాన్ని అభినందించారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై తగ్గేదేలే



పరీక్షా పత్రాల లీకేజీల వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని, ఈ డిమాండ్‌పై ఎలాంటి చర్చలకు, రాజీకి తావులేదని 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) స్పష్టం చేసింది. ప్రభుత్వ ప్రతినిధులు చర్చలు జరపాలనుకుంటే, నిరసన జరుగుతున్న జంతర్ మంతర్ వద్దకే రావాలని స్పష్టం చేసింది. ఈ మేరకు గురువారం సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కే మీడియాతో మాట్లాడారు. "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు మా నిరసన కొనసాగుతుంది. ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదు. అదే సమయంలో, సోనమ్ వాంగ్‌చుక్ గారు తన ప్రాణాలను పణంగా పెట్టడం మాకు ఇష్టం లేదు. దేశానికి ఆయన సేవలు ఎంతో అవసరం కాబట్టి, ఆయన తన ఆమరణ నిరాహార దీక్షను విరమించాలని కోరుతున్నాం" అని డిప్కే విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం గురుగ్రామ్‌లోని మేదాంత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వాంగ్‌చుక్ దీక్ష గురువారం నాటికి 26వ రోజుకు చేరుకుంది. కేంద్ర మంత్రులతో చర్చల విషయంపై డిప్కే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "కేంద్ర మంత్రి జేపీ నడ్డా నివాసంలో చర్చల పేరుతో మమ్మల్ని ఐదు గంటల పాటు ఎదురుచూసేలా చేశారు. కేవలం 10 నిమిషాలు మాత్రమే మాట్లాడారు. ఇది సమయాన్ని వృథా చేయడమే. ఒకవైపు మమ్మల్ని చర్చలకు పిలుస్తూనే, మరోవైపు విద్యార్థులపై దారుణంగా దాడులు చేయించారు. ఇకపై ప్రభుత్వం ఏమైనా మాట్లాడాలనుకుంటే, తదుపరి సమావేశం జంతర్ మంతర్‌లోనే జరగాలి" అని ఆయన అన్నారు. ఈ ఆందోళనను రాజకీయం చేస్తున్నారన్న నడ్డా వ్యాఖ్యలపై స్పందిస్తూ.. "ఆయనకు రాజకీయాలు అంతగా నచ్చకపోతే, పదవి నుంచి తప్పుకోవచ్చు కదా? ఎన్నికల ర్యాలీలు, ఓట్లు అడిగేది వారు. మేము విద్యార్థులకు న్యాయం చేయాలని మాత్రమే కోరుతున్నాం" అని డిప్కే బదులిచ్చారు. సీజేపీ జాతీయ అధికార ప్రతినిధి అశుతోశ్ రంకా మాట్లాడుతూ.. "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా మా ప్రధాన డిమాండ్. దానిపై చర్చల్లేవు. వ్యవస్థలో పైనుంచి కింది వరకు అసమర్థులు, అవినీతిపరులు తిష్ట వేయడం వల్లే పేపర్ లీకులు జరుగుతున్నాయి. వీరందరి పైన ధర్మేంద్ర ప్రధాన్ ఉన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు ఈ సమస్యకు పరిష్కారం లభించదు" అని తీవ్రంగా విమర్శించారు. ఈ ఉద్యమం తమ హక్కుల కోసం పోరాడేలా ఓ తరాన్ని ప్రేరేపించిందని, ఇదే తమ అతిపెద్ద విజయమని ఆయన పేర్కొన్నారు.

## పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పేపర్ లీకేజీ కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా, వేగంగా న్యాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. ఈ మేరకు ఫాస్ట్-ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన గంటల వ్యవధిలోనే ఈ ప్రక్రియను మొదలుపెట్టింది. నీట్ పేపర్ లీకేజీ కేసులో నిందితులను కొత్తగా తీసుకొచ్చిన 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్ట్-2024' కింద విచారించనున్నారు. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చట్టం కింద దోషులుగా తేలిన వారికి గరిష్ఠంగా 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా విధించే అవకాశం ఉంది. ఈ కేసుల విచారణ కోసం తొలి దశలో నాలుగు రాష్ట్రాల్లో ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. బాంబే, కలకత్తా, ఢిల్లీ, మధ్యప్రదేశ్ హైకోర్టుల పరిధిలో ఈ ప్రత్యేక కోర్టులు పనిచేయనున్నాయి. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న నాలుగు కేసులను ఈ ఫాస్ట్-ట్రాక్ కోర్టులకు బదిలీ చేయనున్నారు. నీట్ పేపర్ లీక్‌కు సంబంధించి ఈ కొత్త చట్టం కింద ఇప్పటికే నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వీటిలో రెండు కేసులు బాంబే హైకోర్టు పరిధిలోకి వస్తాయి. ఈ కేసుల విచారణ కోసం ప్రత్యేక ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలను, హైకోర్టులను కేంద్రం అధికారికంగా కోరనుంది. రోజువారీ విచారణ జరిపి, కేసులను త్వరగా పరిష్కరించాలని ఈ అభ్యర్థనలో పేర్కొననుంది. నీట్‌తో పాటు యూపీఎస్సీ, ఎస్ఎస్సీ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్ వంటి ఇతర పోటీ పరీక్షలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పేపర్ లీకేజీలు కూడా ఈ కొత్త చట్టం పరిధిలోకి వస్తాయని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. యువత భవిష్యత్తు, సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. "యువత భవిష్యత్తును దెబ్బతీయాలని ప్రయత్నించే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదు" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. దోషులకు కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## సంపాదకీయం

‘కాక్రోచ్ జనతా పార్టీ’ (సీజేపీ) ఉద్యమం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి సూర్యకాంత్ మే నెలలో నిరుద్యోగ యువతను ‘బొద్దింకలు’, ‘సమాజ పరాన్నజీవులు’ అని వ్యాఖ్యానించడంతో ఆగ్రహించిన అభిజిత్ దీప్కే అనే మాజీ ఆమ్ ఆద్మీ పార్టీ వ్యూహకర్త ఈ వ్యంగ్య ఉద్యమాన్ని ప్రారంభించారు. బీజేపీ పేరును అనుకరిస్తూ ‘కాక్రోచ్ జనతా పార్టీ’ అని పెట్టిన ఈ సంస్థ, కేవలం రెండు నెలల వ్యవధిలోనే మూడున్నర లక్షలమంది సభ్యత్వం, రెండు కోట్లకు పైగా ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్లను సంపాదించుకుంది. ఎన్నికల సంఘంలో నమోదు కాకపోయినా, విద్యార్థులు, వృత్తి నిపుణులు, యువ కుటుంబాలను ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్దకు లాగగలిగింది. నీట్ పరీక్ష అవకతవకలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో మొదలైన ఈ నిరసన, జూలై 20న పార్లమెంట్‌వైపు పదివేలమందికి పైగా చేసిన మార్చ్‌తో పెద్ద మలుపు తిరిగింది. పోలీసులు బాష్పవాయువు, లాఠీలతో స్పందించడంతో దాదాపు 180మంది గాయపడగా, 70 మందిని అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ హింసాత్మక ఘటన ఉద్యమకారుల్ని బెదిరించలేదు సరికదా, మరింత పట్టుదలగా మార్చింది. “ఇది జెన్-జెడ్‌తో ఆడే ఆటగా ప్రభుత్వం భావిస్తే పొరపాటే” అని 20 ఏళ్ల విద్యార్థిని వ్యాఖ్యానించడం ఉద్యమం వెనుక ఆగ్రహాన్ని ప్రతిబింబిస్తుంది.

ఈ ఉద్యమం భారత రాజకీయ ముఖచిత్రాన్ని ఎలా మారుస్తుందనే ప్రశ్నపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బీజేపీ వ్యతిరేకుల్లో ఒక వర్గం ఈ స్వీయ-వ్యంగ్య కార్యకర్తల సమీకరణలో ఆశాకిరణాన్ని చూస్తోంది. కాంగ్రెస్‌తో సహా విపక్ష పార్టీలు సీజేపీతో అడుగులు కలపాలని కొందరు వాదిస్తుండగా, మరోవైపు ఇదే ఉద్యమం కాంగ్రెస్‌ను మింగేయవచ్చనే ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. “ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ, పంజాబ్‌లలో కాంగ్రెస్‌ను ముగించింది. ఇప్పుడు సీజేపీ కాంగ్రెస్‌ను ఎక్కడ ముగిస్తుందో చూద్దాం” అని బీజేపీతో అనుబంధమున్న ఎన్నికల వ్యూహకర్త దేవేంద్రకుమార్ ‘ఎక్స్’లో చేసిన వ్యాఖ్య ఈ భయాన్ని ప్రతిబింబిస్తుంది. విపక్షాల్లోనూ ఏకాభిప్రాయం లేదు. సమాజ్‌వాదీ పార్టీ, వామపక్షాలు ఈ నిరసనకారులతో కలవడం ద్వారా విపక్ష స్థానాన్ని విస్తరించుకోవచ్చని భావిస్తుండగా, కాంగ్రెస్‌లో మాత్రం ఈ ఉద్యమానికి ‘రెండో పాత్ర’ పోషించడం ఉపయోగకరమేనా? అనే సందేహాలు నెలకొన్నాయి. జూలై 21న ప్రధాని నరేంద్ర మోదీ నివాసం ఎదుట ధర్నా చేపట్టడం ద్వారా ఈ క్షణాన్ని సొంతం చేసుకోవాలని కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇలాంటి రాజకీయేతర ఉద్యమాలకు గతంలో మూడు ఉదాహరణలు ఉన్నాయి -2011 అన్నా హజారే-కేజ్రీవాల్ అవినీతి వ్యతిరేక ఉద్యమం, 2012 నిర్భయ నిరసనలు, 2019-20 సీఏఏ వ్యతిరేక ఆందోళనలు, 2020-21 రైతు ఉద్యమాలు. వీటిలో రైతు ఉద్యమం ఢిల్లీ చుట్టుపక్కల సంపన్న రైతులకే పరిమితం కాగా, సీఏఏ నిరసనలు ముస్లిం అంశంగా చిత్రీకరించబడ్డాయి. దీంతో అపొలిటికల్‌గా చెప్పుకునే మధ్యతరగతి వర్గం అన్నా ఉద్యమానికి కొవ్వొత్తులు వెలిగించినా, రైతు ఉద్యమంపట్ల మౌనం వహించి, సీఏఏ వ్యతిరేక ఉద్యమానికి

### ఎవరికి మలుపు!?

వ్యతిరేకంగా మారింది. ఈ రెండు ఉద్యమాలు జాతీయస్థాయిలో ఎన్నికల ఫలితాలపై పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. ఎందుకంటే వాటిని బీజేపీ ఒక వర్గ ప్రయోజనంగా విభజించి చూపగలిగింది. అయితే సీజేపీ నిరసనకారులు హిందీ హృదయ ప్రాంతంలోని బీజేపీ కంచుకోటల్లో విస్తరించిన యువత. హిందూ-హిందీ వర్గానికి చెందిన సామాజికంగా విభిన్నమైన సమూహం కావడంతో, వీరిని ఒక వర్గ ప్రయోజనంగా ముద్ర వేయడం బీజేపీకి కష్టతరమవుతోంది. ఇదే ఈ ఉద్యమాన్ని బీజేపీకి అపూర్వమైన సవాలుగా, విపక్షానికి ఒక అవకాశంగా మారుస్తోంది.

ఈ ఉద్యమం బీజేపీని నిజంగా కుదిపేస్తుందా? అనేది ఇంకా తేలని ప్రశ్నే. 2019లో అత్యధిక బలంతో గెలిచినప్పుడు కూడా బీజేపీకి దేశవ్యాప్తంగా కేవలం 37 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. అంటే 60 శాతానికిపైగా భారతీయులు ఎప్పుడూ బీజేపీకి ఓటు వేయడం లేదు. నిరసన ఒక నిర్దిష్ట వర్గానికో, ప్రాంతానికో పరిమితమైతే బీజేపీ పెద్దగా ఆందోళన చెందదు; పైగా ఎదురుదాడి ద్వారా తనకు అనుకూలంగా మలుచుకునే అవకాశం కూడా ఉంటుంది. గతంలో రైతు, సీఏఏ ఉద్యమాల సమయంలో అలాగే జరిగింది. అయితే ప్రస్తుత తరం మునుపటి తరానికి భిన్నమైనది. మోదీ 2014లో ప్రధాని అయినప్పుడు కేవలం ఎనిమిదేళ్ల వయసున్న నేటి 20 ఏళ్ల నిరసనకారులు, తమ తల్లిదండ్రుల తరం హర్షించిన రాజకీయ వారసత్వాన్ని ఇప్పుడు ప్రశ్నిస్తున్నారు. వాట్సాప్ తరం మోదీ నాయకత్వంలో హిందుత్వ 2.0 ఎదుగుదలకు ఊతమిస్తే, ఇప్పుడు దాన్ని సవాలు చేస్తున్నది ఇన్‌స్టాగ్రామ్ తరం అని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలు (2029) సమీపిస్తున్న వేళ లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ద్వారా తన ఓటు-సీట్ల నిష్పత్తిని మెరుగుపరచుకోవాలని బీజేపీ చూస్తోంది. అయితే గతంలో పనిచేసిన నిరసనల నిర్వహణ వ్యూహాలు ఈసారి అంతగా ఫలించకపోవచ్చు. ఎందుకంటే ఇది కొత్తతరం మనస్తత్వంతో వ్యవహరించాల్సి వస్తోంది. అప్పుడు జేపీ ఉద్యమం, అన్నా ఉద్యమంలాంటి ప్రజా ఉద్యమాలను కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మలచుకోవడంలో బీజేపీ, దాని పూర్వరూపమైన జనసంఘ్ విజయం సాధించాయి. ఇప్పుడు తొలిసారిగా అలాంటి ఉద్యమమే స్వయంగా బీజేపీపైనే పరీక్షకు నిలుస్తోంది. అయితే బలమైన సిద్ధాంతం, క్రమశిక్షణ కలిగిన సంస్థాగత నిర్మాణం, రాజ్యాధికారాన్ని వినియోగించే సంసిద్ధత ఉన్న బీజేపీని ఢీకొట్టడం అంత సులభం కాదు. గతంలో ఇలాంటి రాజకీయేతర ఉద్యమాలు భారత రాజకీయాల్లోని ఉదారవాద, లౌకిక మధ్యేమార్గంపై ప్రజా విశ్వాసాన్ని కోల్పోయేలా చేశాయి తప్ప, స్పష్టమైన పరిష్కారాన్ని అందించలేకపోయాయి. కాక్రోచ్ ఉద్యమం కూడా భారత ప్రజాస్వామ్య సంక్షోభానికి ఒక లక్షణమే తప్ప, పరిష్కారం కాదన్న వాదన కూడా వినిపిస్తోంది. బీజేపీ తనపై ప్రయోగించిన అదే అస్త్రాన్ని కాంగ్రెస్ ఇప్పుడు తిప్పికొట్టగలదా? అనేది కాలమే తేల్చాల్సిన ప్రశ్న. ఈ ఉద్యమం ముందు బీజేపీకి, విపక్షానికి ఇరువురికీ అవకాశాలు, సవాళ్లు రెండూ సమానంగా ఉన్నాయి!

## పనికొచ్చే పలుకు



## నిన్ను నిన్నుగా ఉండనిచ్చే స్నేహం

“పాత స్నేహితుల వల్ల కలిగే అతిపెద్ద లాభం ఏంటంటే, వారిముందు మనం ఎంత అమాయకంగా ప్రవర్తించినా పర్వాలేదు” -ఈ మాటలో ఒక గొప్ప జీవిత సత్యం దాగి ఉంది. మనం రోజూ కలిసే చాలామంది ముందు ఒక ముసుగు వేసుకుని బతుకుతాం. ఆఫీసులో సహోద్యోగుల ముందు నేర్పరితనం చూపించాలి. కొత్త పరిచయాల ముందు తెలివిగా కనిపించాలి. సమాజం ముందు ఎప్పుడూ ‘పరిపూర్ణం’గా ఉండాలి అనే ఒత్తిడి మనల్ని వెంటాడుతూనే ఉంటుంది. కానీ చిన్నప్పటి నుంచి పరిచయమున్న నిజమైన స్నేహితుల ముందు మాత్రమే మనం ఈ ముసుగును తీసేసి, అసలైన మనల్ని మనం చూపించుకోగలుగుతాం.

ఎందుకంటే వాళ్లకు మన గతం తెలుసు. మన తప్పులు తెలుసు. మనం ఎదిగొచ్చిన దారి తెలుసు. చిన్నప్పుడు మనం చేసిన వెర్రి పనులు, అమాయకంగా అడిగిన ప్రశ్నలు, తడబడుతూ చేసిన ప్రయత్నాలు -ఇవన్నీ వాళ్లకు తెలిసినవే. కాబట్టి ఇప్పుడు మనం ఏదైనా తెలియనితనంతో మాట్లాడినా, ఏదోక విషయంలో వెనుకబడినట్టు కనిపించినా, వాళ్లు మనల్ని అనుమానంగా చూడరు, తీర్పు చెప్పరు. “నీకు ఇది కూడా తెలియదా?” అని హేళన చేయరు. బదులుగా, “ఫర్వాలేదు, నేర్చుకుందాం” అనే ధోరణితో మనతో పాటు నడుస్తారు. ఈ నిర్భయత్వమే నిజమైన స్నేహానికి పునాది.

మనుషులుగా మనం ఎదగాలంటే, కొత్త విషయాలు నేర్చుకోవాలంటే, ముందు తప్పులు చేయడానికి సిద్ధపడాలి. కానీ ఎప్పుడూ ‘పరిపూర్ణంగా’ కనిపించాలనే ఒత్తిడిలో ఉన్నప్పుడు, మనం రిస్క్ తీసుకోవడానికి భయపడతాం. కొత్తగా ఏదైనా ప్రయత్నించడానికి వెనుకాడతాం. ఎందుకంటే తప్పు చేస్తే ఎవరో నవ్వుతారేమో, తక్కువ చేసి చూస్తారేమో అనే భయం మనల్ని కట్టిపడేస్తుంది. కానీ పాత స్నేహితుల సమక్షంలో ఈ భయం ఉండదు. వారి ముందు మనం ఎంత అమాయకంగా, ఎంత అసంపూర్ణంగా కనిపించినా, వారి ప్రేమ మారదు అనే భరోసా ఉంటుంది. ఈ భరోసానే మనల్ని నిజాయితీగా ఉండేలా, భయం లేకుండా ప్రశ్నించేలా, తిరిగి ప్రయత్నించేలా ప్రోత్సహిస్తుంది.

జీవనశైలిని మార్చుకోవాలనుకునే వారికి ఈ విషయం ఎంతో విలువైనది. మనం మన లైఫ్‌స్టైల్‌ను మెరుగుపరుచుకోవాలంటే, ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకోవాలంటే, మొదట్లో తడబడటం, విఫలం కావడం సహజం. అలాంటప్పుడు మనల్ని విమర్శించే వారికంటే, మనతో పాటు నవ్వుతూ ఓదార్చే వారి అవసరమే ఎక్కువ. అలాంటి స్నేహితులు ఉంటే, కొత్త అలవాటును ప్రారంభించడానికి, పాత అలవాటును వదిలేయడానికి అవసరమైన ధైర్యం దానంతటదే వస్తుంది. వారు మనల్ని ఏ రూపంలో చూసినా అంగీకరిస్తారు కాబట్టి, మనం కూడా మనల్ని మనం నిజాయితీగా అంచనా వేసుకోగలుగుతాం.

అందుకే జీవితంలో ఇలాంటి పాత స్నేహాలను కాపాడుకోవడం చాలా ముఖ్యం. కొత్త స్నేహాలు ఎన్ని వచ్చినా, వాటిలో ఈ నిర్భయత్వం, ఈ నిష్కల్మషమైన అంగీకారం దొరకడం కష్టం. మన నిజ స్వరూపాన్ని చూపించుకోగలిగే చోటే మనం నిజంగా ఎదగగలం. అలాంటి ఒక్క స్నేహాన్నైనా జాగ్రత్తగా కాపాడుకోగలిగితే, అదే మన జీవితానికి ఒక గొప్ప ఆసరాగా నిలుస్తుంది.

# ద్రవ్యోల్బణం దారి తప్పుతోందా?

క్రూడాయిల్ ధరలు వందకుపైగా రోజులుగా అధిక స్థాయిలో కొనసాగుతుండటంతో ద్రవ్యోల్బణంపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. పశ్చిమాసియా సంఘర్షణ ప్రభావం ఇప్పటికే టోకు ధరల సూచీలో ప్రతిఫలిస్తుండగా, వినియోగదారులపై దాని భారం ప్రభుత్వ విధాన నిర్ణయాలపైనే ఆధారపడి ఉంది. ఆలస్యమైన రుతుపవనాలు, ‘సూపర్ ఎల్ నినో’ భయాలు ఆహార ద్రవ్యోల్బణాన్ని మరింత తీవ్రతరం చేసే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ఆర్బీఐ ఈ ఆర్థిక సంవత్సరానికి అంచనాలను పెంచగా, పూర్తి ఏడాది ద్రవ్యోల్బణం 5-5.5 శాతానికి చేరుకునే సూచనలు స్పష్టమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, చమురు కంపెనీలు తీసుకునే నిర్ణయాలే సామాన్యుడి జేబుపై అసలు ప్రభావాన్ని నిర్దేశించనున్నాయి.




గత కొన్ని నెలలుగా భారత్‌లో ధరల పరిస్థితి ఊగిసలాటలో సాగుతోంది. ముందు పెరిగి, తర్వాత తగ్గి, మళ్లీ పెరిగే క్రమం కొనసాగుతోంది. పశ్చిమాసియాలో యుద్ధం మొదలవడానికి ముందు క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టినా, సంఘర్షణ మొదలయ్యాక అవి మళ్లీ ఎగబాకాయి. బంగారం ధరలు ఔన్సుకు 4,000-4,200 డాలర్ల శ్రేణిలో స్థిరపడినా, ఈ స్థాయి కూడా ఏళ్ల తరబడి కొనసాగుతున్న పెరుగుదల ధోరణినే ప్రతిబింబిస్తోంది. స్వల్పకాలిక ద్రవ్యోల్బణ అంచనాలు నిరాశాజనక స్థాయి నుంచి కాస్త ఆశాజనక స్థాయికి చేరుకున్నా, ఇప్పుడు ‘సూపర్ ఎల్ నినో’ ప్రభావం, ఆహార ధరల పెరుగుదల భయాలు మళ్లీ ఆందోళన రేకెత్తిస్తున్నాయి. వాస్తవ గణాంకాలు కూడా ఈ ఆందోళనలను ధృవీకరిస్తున్నాయి. జూన్‌లో ద్రవ్యోల్బణం అంచనాలను మించి 4.38 శాతానికి చేరుకుంది.. ఇది 18 నెలల గరిష్ఠ స్థాయి. ఆలస్యమైన రుతుపవనాలు కూరగాయల ధరలను పెంచగా, ప్రపంచ ఇంధన ధరలు రవాణా వ్యయాలపై ప్రభావం చూపాయి. ఈ నేపథ్యంలో పూర్తి ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణాన్ని ఎలా అంచనా వేయాలన్నది ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది.

క్రూడాయిల్ ధరలు చాలా రోజులుగా అధిక స్థాయిలోనే కొనసాగడం ఒక ప్రధాన సవాలు. ఈ పెరుగుదల ఇప్పటికే కంపెనీల వ్యయ లెక్కల్లోకి చేరిపోయి, టోకు ధరల సూచీలో ప్రతిఫలిస్తూ కోర్ ద్రవ్యోల్బణాన్ని పెంచింది. యుద్ధానికి ముందున్న సమతుల్యత పునరుద్ధరణ అయితే క్రమంగా ఉపశమనం లభించే అవకాశం ఉన్నా, ఉత్పత్తిదారులు తుది ధరలను తగ్గిస్తారా? అన్నదే అసలు ప్రశ్న. ఇప్పటికే అధిక ఇంధన ధరలు పురుగుమందులు, ఎరువులు, పెయింట్లు, వాహనాలు, గాజు, సిరామిక్స్‌వంటి ఉత్పత్తుల ధరల్లోకి చొచ్చుకుపోయాయి. రెస్టారెంట్లు తమ మెనూ ధరలను పెంచేశాయి. ఇంధన సరఫరా సాధారణ స్థితికి చేరుకున్నా ఈ ధరలు తగ్గే అవకాశం తక్కువే. యుద్ధరత దేశాల మధ్య శాశ్వత శాంతి ఒప్పందం కుదిరినా, సాధారణ సరఫరా పునరుద్ధరణకు దాదాపు మూడు నెలలు పట్టవచ్చు. ఇదే పరిస్థితి విమానయాన సంస్థలకూ వర్తిస్తుంది. ఏటీఎఫ్ ధరలు తగ్గినా, సంఘర్షణ ప్రభావిత ప్రాంతాలను తప్పించుకునేందుకు మార్గం మార్చడం వంటి కారణాలవల్ల నష్టాలు కేవలం ఇంధన వ్యయాలకే పరిమితం కావు గనుక, చార్జీలను పూర్తిగా తగ్గించే అవకాశం తక్కువ. అందువల్ల టోకు ధరల సూచీ దిగువముఖం పట్టినా, వినియోగదారులకు ఆ ప్రయోజనం పూర్తిగా బదిలీ కాకపోవచ్చు. వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) విషయంలో మాత్రం పరిస్థితి కాస్త భిన్నం. ఇక్కడ ఇంధన ప్రభావం ప్రధానంగా ప్రభుత్వ విధాన నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుంది. క్రూడాయిల్ ధరలు ఎగబాకినప్పుడు వినియోగదారులకు గ్యాస్ ధరలు కొంతమేర పెరిగినా, పెట్రోల్-డీజిల్ ధరలు మాత్రం మారకుండా ఉంచారు; తర్వాత ఎక్సైజ్ సుంకం తగ్గించి, తర్వాత మూడు దశల్లో రిటైల్ ధరలను పెంచారు. కాబట్టి బ్రెంట్ ధరలు దిగువస్థాయికి చేరుకున్నప్పుడు, ప్రభుత్వం మరియు చమురు మార్కెటింగ్ కంపెనీలు ఏం నిర్ణయిస్తాయన్నదే మొత్తం ద్రవ్యోల్బణ ప్రభావాన్ని శాసిస్తుంది (సీపీఐలో ఇంధన ఉత్పత్తుల వెయిటేజ్ 4.8 శాతం). బంగారం విషయానికొస్తే, దీని ధరల కదలిక సీపీఐలోని వ్యక్తిగత సంరక్షణ విభాగంలో ప్రతిఫలిస్తుంది (మొత్తం సీపీఐలో దీని వెయిటేజ్ 0.62 శాతం). బంగారం ధర తగ్గినప్పటికీ, విలువైన లోహాలపై అధిక సుంకం విధించడం వల్ల ఈ విభాగంలో ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఇక్కడ కూడా ఏడాది మొత్తం ద్రవ్యోల్బణంపై ప్రభావం ప్రభుత్వ నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది.

అన్నింటికంటే మించి ఆహార ద్రవ్యోల్బణం ప్రధాన ఆందోళనగా మిగిలింది. రుతుపవనాలు ఆలస్యంగా రావడంతో మొత్తం వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉండగా, జూలైనుంచి ‘సూపర్ ఎల్ నినో’ ప్రభావం అంచనాలు దీన్ని మరింత జటిలం చేస్తున్నాయి. వర్షచ్ఛాయ ప్రాంతాల్లోని వ్యవసాయ ప్రాంతాలపై ఎక్కువ ప్రభావం పడే అవకాశం ఉండగా, పప్పుధాన్యాలు, ముతక ధాన్యాలు, నూనెగింజల వంటి ఉత్పత్తి సమూహాలు ఎక్కువగా ప్రభావితమయ్యే వర్గాలు. గత ఏడాది తక్కువ బేస్‌తో పోలిస్తే ఈసారి ధరల పెరుగుదల మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. దీంతో ఆహార ద్రవ్యోల్బణం ఏడాదికి 5-6 శాతానికి పైగా నమోదయ్యే అవకాశం ఉంది. దీనికి కనీస మద్దతు ధరల (ఎంఎస్‌పీ) పెంపు కూడా తోడైతే మార్కెట్‌లో బెంచ్‌మార్క్ ధరలు అధిక స్థాయిలోనే నిలిచే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం అందిస్తున్న ఎరువుల సబ్సిడీలో కొంత భాగాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకుని ధరలను పెరగనిస్తుందా? అన్నది కూడా చూడాల్సి ఉంది.

ప్రపంచవ్యాప్తంగా రవాణా, సరుకు రవాణా వ్యయాలు పెరిగాయి. ఇవి సాధారణ స్థితికి చేరుకోవడానికి సమయం పడుతుంది. ఒపెక్ ఉత్పత్తిని పెంచేందుకు అంగీకరించినా, గల్ఫ్ దేశాల్లో దెబ్బతిన్న ఇంధన మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు నెలలు, ఏళ్లు కూడా పట్టవచ్చు. దీంతో మార్కెట్‌లో నెలకొన్న నిబంధనలు, ధరలను బట్టి ఇంధన ఒప్పందాలను పునర్‌వ్యవస్థీకరించాల్సిన అవసరం ఏర్పడుతుంది. చివరగా, దేశీయంగా ఇంధన రిటైల్ ధరలపై ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. గత సంఘర్షణ సమయంలో, క్రూడాయిల్ ధరలు తగ్గినప్పుడు కూడా స్వల్పకాలిక కాల్పుల విరమణ సమయంలో రిటైల్ ధరలను మార్చకుండా ఉంచారు; ఈ విధానం ఇకపైనా కొనసాగుతుందా అన్నది చూడాలి. వాస్తవానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఇప్పటికే 2026-27 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణ అంచనాను 4.7 శాతం నుంచి 5.1 శాతానికి (రుతుపవన లోటు, భౌగోళిక రాజకీయ సంఘర్షణల ప్రభావాన్ని కారణంగా చూపుతూ) పెంచింది. ప్రస్తుత పరిస్థితులను బట్టిచూస్తే, ఈ ఆర్థిక సంవత్సరం ద్రవ్యోల్బణం 5-5.5 శాతం స్థాయికి చేరుకునే అవకాశం ఉంది, ముఖ్యంగా ఆర్థిక సంవత్సరం రెండో అర్ధభాగంలో ఆహార ద్రవ్యోల్బణం మరింత పెరిగే అవకాశం ఉన్నందున! ■



జీవితంలో చాలా విషయాలు నేర్చుకోవడం సులభమే కానీ, వాటిలో నైపుణ్యం సాధించడమే కష్టం. ఆ నైపుణ్యానికి అడ్డుకట్ట వేసేది -పట్టుదల లోపించడం. ప్రతిభావంతులకు ఏం చేయాలో బాగా తెలిసినా.. దాన్ని సరిగా చేయరు లేదా కొన్నాళ్లు చేసి వదిలేస్తుంటారు. నిరంతర సాధన మాత్రమే మిమ్మల్ని అందరి కంటే ఉత్తములుగా మారుస్తుంది. ఒక విషయాన్ని ఒక్కసారి నేర్చుకుంటే సరిపోదు, దాన్ని ప్రతిరోజూ మెరుగుపరుచుకుంటూ ఉండాలి. చిన్న చిన్న తప్పులను సరిదిద్దుకుంటూ, ఓపికగా ముందుకు సాగేవారే చివరికి అసలైన నైపుణ్యాన్ని సొంతం చేసుకుంటారు. ఆరంభశూరత్వం కాదు, స్థిరమైన అభ్యాసమే విజయానికి నిజమైన పునాది.

-మహాదేవ

**వింతల్లో వింతలు**

## కూలిన వంతెనపైనే జర్నీ



గ్రీస్‌లోని థెస్సలీ ప్రాంతంలో 2023లో సంభవించిన ‘డేనియల్’ తుఫాను గ్రీస్, బల్గేరియా, టర్కీలను అతలాకుతలం చేసి వేలాది మంది ప్రాణాలు తీసింది. ఈ వరదల్లో థెస్సలీలో 79 వంతెనలు దెబ్బతిన్నాయి. వాటిలో ఒకటైన పలైయోపిర్గోస్ వంతెన మధ్యభాగం కుంగిపోయి పూర్తిగా కూలిపోయింది. టెంపి, అగియా మున్సిపాలిటీలను కలిపే ఈ వంతెన స్థానికులకు కీలక మార్గం అయినప్పటికీ, దాని మధ్యభాగం పినియోస్ నదీజలాలకు కొన్ని అంగుళాల ఎత్తులోనే వంగిపోయి ఉంది. అధికారికంగా వంతెనను మూసివేసినా, హెచ్చరిక బోర్డులు తప్ప ఎలాంటి అడ్డంకులు లేకపోవడంతో స్థానిక వాహనదారులు నిత్యం ప్రమాదకర వంతెనపైనే ప్రయాణిస్తున్నారు. లారిస్సానెట్ పత్రిక తీసిన డ్రోన్ దృశ్యాల్లో ఒక వాహనం అడ్డంకుల మధ్య నెమ్మదిగా వంతెన దాటడం కనిపించింది. ప్రత్యామ్నాయ మార్గం చాలా దూరమవడంతో సమయం, ఇంధనం ఆదా కోసమే చాలామంది ఈ రిస్క్ తీసుకుంటున్నారు.

# వైభవ్ రికార్డు హాఫ్ సెంచరీ..

## ఎట్టకేలకు టీమిండియాకు తొలి విజయం..!





టీ20ల్లో వరసగా ఆరు ఓటములతో అవమానపడ్డ భారత జట్టు గెలుపు బాట పట్టింది. అనుకున్నట్టే జింబాబ్వే పర్యటనను భారీ విజయంతో ఆరంభించి సిరీస్‌లో ముందంజ వేసింది. 126 పరుగుల స్వల్ప ఛేదనలో వైభవ్ సూర్యవంశీ(50) మెరుపు ఇన్నింగ్స్‌తో అంతర్జాతీయంగా మొదటి అర్ధ శతకం నమోదు చేయగా.. ఇషాన్ కిషన్(35) దంచేశాడు. 11 ఓవర్లకే స్కోర్ వంద దాటేయగా.. తిలక్ వర్మతో కలిసి కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్(28 నాటౌట్) లాంఛనం ముగించాడు. ఏడు వికెట్లతో గెలుపొందిన భారత్ 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లగా.. కెప్టెన్‌గా అయ్యర్ తొలి విజయాన్ని రుచి చూశాడు.

స్వదేశంలో ఇటీవలే బంగ్లాదేశ్‌పై టెస్టు సిరీస్ విజయం, టీ20లో గెలుపుతో జోరు మీదున్న జింబాబ్వేకు గట్టి షాకిచ్చింది భారత్. తొలుత బౌలర్ల ప్రదర్శనతో 125కే కట్టడి చేసిన టీమిండియా.. స్వల్ప లక్ష్యాన్ని 13.2 ఓవర్లలోనే ఉఫ్‌మనిపించింది. ఇంగ్లండ్ గడ్డపై విఫలమైన ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(50) పిడుగల్లే రెచ్చిపోగా చూస్తుండగానే చిన్నపాటి లక్ష్యం మంచుముక్క కంటే వేగంగా కరిగిపోయింది. ఇన్నింగ్స్ రెండో ఓవర్లోనే రెండు సిక్సర్లు, ఫోర్ బాదిన సూర్యవంశీ ఐపీఎల్ తరహా విధ్వంసాన్ని కళ్లకు కట్టాడు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ(1) త్వరగా ఔటయ్యాక.. సూర్యవంశీ మరింత రెచ్చిపోయాడు.

ముజరబనిని బాదేస్తూ.. 5వ ఓవర్లో రెండు ఫోర్లు, సిక్సర్ కొట్టి అర్ధ శతకానికి చేరువయ్యాడు. ఇషాన్ కిషన్(35) సైతం మూడు ఫోర్లు సంధించగా 6 ఓవర్లకే స్కోర్ 68కి చేరింది. ఆ తర్వాతి ఓవర్లోనే డబుల్స్‌తో 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ అందుకున్న వైభవ్.. వెంటనే ఔటయ్యాడు. అనంతరం.. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(28 నాటౌట్) జతగా కిషన్ చెలరేగాడు. వీరిద్దరు ధనాధన్ ఆడి 11 ఓవర్లకే స్కోర్ వంద దాటించారు. ఇషాన్ ఔటైనా.. వైస్ కెప్టెన్ తిలక్ వర్మ(6 నాటౌట్) సాయంతో అయ్యర్ లాంఛనం ముగించాడు. 7 వికెట్లతో గెలుపొందిన భారత్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆధిక్యంలోకి వెళ్లింది.

**32కే నాలుగు వికెట్లు**

టాస్ ఓడిన ఆతిథ్య జట్టుకు ఆదిలోనే షాకిచ్చాడు మయాంక్ యాదవ్(2-18). దాదాపు రెండేళ్ల తర్వాత టీ20ల్లో పునరాగమనం చేసిన మయాంక్ మొదటి ఓవర్లోనే డేంజర్ బ్రియాన్ బెన్నెట్(0)ను సున్నాకే ఔట్ చేశాడు.. అదే ఊపులో మోర్స్‌ను డగౌట్ చేర్చాడు. మరో ఎండ్‌లో ప్రిన్స్ యాదవ్(2-19), సికిందర్ రజా(4)ను శివం దూబే ఔట్ చేయగా 32కే నాలుగు వికెట్లు కోల్పోయింది జింబాబ్వే. వంద లోపే చాపచుట్టేసిలా కనిపించిన రజా బృందాన్ని వెస్లీ మధీవెరె(39), రియాన్ బురి(26)లు ఆదుకున్నారు. దూబేను టార్గెట్ చేసి వీరు బౌండరీలతో స్కోర్ బోర్డును ఉరికించారు. ఆఖర్లో మరుమణి(27 నాటౌట్) ధాటిగా ఆడడంతో ఆతిథ్య జట్టు స్కోర్ వంద దాటింది. ఈ ముగ్గురు రాణించడంతో నిర్ణీత ఓవర్లలో జింబాబ్వే 7 వికెట్ల నష్టానికి 125 రన్స్ కొట్టింది.

**వైభవ్ ఆడితే రికార్డులు గల్లంతే.. అత్యంత పిన్నవయస్కుడిగా మరో ఘనత..!**

జూనియర్ స్థాయిలో, ఐపీఎల్‌లో ప్రకంపనలు రేపిన వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్‌లోనూ రికార్డు సృష్టించాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో విఫలమైన ఈ కుర్రాడు.. జింబాబ్వే పర్యటనలో తన మార్క్ విధ్వంసంతో మెరుపు అర్ధ శతకం సాధించాడు. హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో వీరవిహారం చేసిన ఈ చిచ్చరపిడుగు 18 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. తద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లో మొట్టమొదటి హాఫ్ సెంచరీ నమోదు చేశాడు 15 ఏళ్ల వైభవ్. అంతేకాదు అంతర్జాతీయ టీ20ల్లో యాభై కొట్టిన అత్యంత చిన్న వయస్కుడిగా రికార్డు నెలకొల్పాడీ క్రికెట్ సంచలనం. ఐపీఎల్‌లో వేగవంతమైన శతకంతో చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ ఈసారి అంతర్జాతీయ క్రికెట్‌లో తన ముద్ర వేశాడు. అండర్-19 వరల్డ్‌కప్ ఫైనల్లో సెంచరీతో టీమిండియాను గెలిపించిన ఈ కుర్రాడు.. ఇప్పుడు అదే వేదికపై మరో రికార్డు పట్టేశాడు. గురువారం హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో జింబాబ్వే బౌలర్ల భరతం పట్టిన వైభవ్ .. కేవలం 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ అందుకున్నాడు. దాంతో, అంతర్జాతీయ టీ20ల్లో మొదటి ఫిఫ్టీ నమోదు చేయడమే కాకుండా.. ఈ ఫీట్ సాధించిన చిన్న వయస్కుడిగా మరో ఘనత సొంతం చేసుకున్నాడు.

## స్పోర్ట్స్

## యాషెస్ షెడ్యూల్ విడుదల.. ఏకకాలంలో అబ్బాయిలు, అమ్మాయిల మ్యాచ్‌లు!



టెస్టు క్రికెట్‌లోని గొప్ప పోరాటాల్లో ఒకటిగా పేరొందిన యాషెస్ సిరీస్(గూంప్త్రవం ాావతీఅవం) షెడ్యూల్ వచ్చేసింది. వచ్చే ఏడాది ఇంగ్లండ్ వేదికగా జరుగునున్న సిరీస్ తేదీలను గురువారం ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఇుజదీ) వెల్లడించింది. ఈసారి ఏకకాలంలో ఆస్ట్రేలియా పురుషుల, మహిళల జట్లు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనున్నాయి. తొలుత పురుషుల యాషెస్ జూన్ 18 నుంచి ట్రెంట్ బ్రిడ్జ వేదికగా మొదలవ్వనుంది. ఆపై జూన్ 24న మహిళల ఏకైక యాషెస్ టెస్టు హెడింగ్లే మైదానంలో జరుగనుంది. గత యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియా గడ్డపై చావుదెబ్బ తిన్న ఇంగ్లండ్ ప్రతీకారానికి సిద్ధమవుతోంది. అప్పటి ఓటమికి బదులు తీర్చుకునేందుకు వచ్చే ఏడాది జూన్‌లో సిరీస్ నిర్వహణకు సిద్ధమవుతోంది ఇంగ్లండ్ వేల్స్ బోర్డు. గురువారం యాషెస్ ఐదు మ్యాచ్‌ల సిరీస్ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈసారి ఏకకాలంలో ఆసీస్ పురుషుల, మహిళల జట్లు ఇంగ్లండ్‌లో పర్యటించేలా సిరీస్‌ను ప్లాన్ చేసింది ఈసీబీ.

**డబ్ల్యూటీసీ ఫైనల్ అనంతరం**

ఓవల్‌లో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 ఫైనల్ (జూన్ 9-13) ముగియగానే యాషెస్ సిరీస్ షురూ కానుంది. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా పురుషుల జట్ల మధ్య జూన్ 18న ట్రెండ్ బ్రిడ్జ్‌లో తొలి టెస్టు మొదలవ్వనుంది. మహిళల యాషెస్ ఏకైక టెస్టు జూన్ 24న లీడ్స్‌లోని హెడింగ్లే స్టేడియంలో జరుగనుంది. అనంతరం మూడు టీ20లు, మూడు వన్డేల సిరీస్‌లో ఆతిథ్య ఇంగ్లండ్‌తో ఆసీస్ మహిళల జట్టు తలపడనుంది.

పురుషుల యాషెస్ షెడ్యూల్

1. మొదటి టెస్టు -- జూన్ 18 -22 ట్రెంట్ బ్రిడ్జ్(నాటింగమ్)
2. రెండో టెస్టు జూన్ 30- జూలై 4, లార్డ్స్ (లండన్)
3. మూడో టెస్టు జూలై 8 -12, ఎడ్జ్‌బాస్టన్(బర్మింగ్‌హమ్)
4. నాలుగో టెస్టు జూలై 21-25, రోస్ బౌల్(సౌతాంప్టన్)
5. ఐదో టెస్టు జూలై 29- ఆగస్టు 2, ది ఓవల్ (లండన్)

అక్షర గౌడ ఫ్యాషన్ సీక్రెట్స్



# మాస్ మహారాజా కొత్త లవ్ స్టోరీ... ఆ హీరోయిన్ తో రొమాన్స్ ఫిక్స్!



టాలీవుడ్‌లో సరికొత్త మల్టీస్టారర్ కాంబినేషన్లకు ఎప్పుడూ విపరీతమైన క్రేజ్ ఉంటుంది. ముఖ్యంగా బాక్సాఫీస్ వద్ద తనదైన మాస్ ఎనర్జీతో దూసుకుపోయే 'మాస్ మహారాజా' రవితేజ, విలక్షణమైన కామెడీ టైమింగ్‌తో అలరించే హీరో శ్రీవిష్ణు కలయికలో ఓ భారీ హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రం రూపుదిద్దుకోబోతోంది. అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మాణంలో, టాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి తెరకెక్కించనున్న ఈ సినిమా గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక సెన్సేషనల్ న్యూస్ తెగ హల్‌చల్ చేస్తోంది. ఈ క్రేజీ మల్టీస్టారర్‌లో రవితేజ సరసన జోడీగా నటించబోయే హీరోయిన్ ఎవరనే సస్పెన్స్‌కు ఎట్టకేలకు తెరపడింది. ఆ వివరాలు చూద్దాం..

**మలయాళ ముద్దుగుమ్మతో మాస్ మహారాజా రొమాన్స్:**

ఈ మోస్ట్ అవైటెడ్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో రవితేజ సరసన కథానాయికగా మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్ ఎంపికైనట్లు టాలీవుడ్ వర్గాల్లో గట్టిగా టాక్ వినిపిస్తోంది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కేయు మోహనన్ కుమార్తెగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మాళవిక, తన గ్లామర్ మరియు యాక్టింగ్ స్కిల్స్‌తో సౌత్ ఇండియాలోనే మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఇక ఈ సరికొత్త కాంబో వెండితెరపై సరికొత్త రొమాంటిక్ మ్యాజిక్ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

**హసిత్ గోలి మార్క్ వినోదం - క్రేజీ టైటిల్స్:**

'రాజ రాజ చోర', 'స్వాగ్' వంటి విభిన్నమైన పూర్తి వినోదాత్మక చిత్రాలతో దర్శకుడిగా తనదైన ముద్ర వేసుకున్న హసిత్ గోలి ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను హ్యాండిల్ చేస్తున్నారు. రవితేజ మాస్ క్రేజ్‌ను, శ్రీవిష్ణు సెటిల్డ్ కామెడీ టైమింగ్‌ను పర్ఫెక్ట్‌గా బ్యాలెన్స్ చేస్తూ ఆయన ఒక అద్భుతమైన స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను దిల్ రాజు తన 'శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్' బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.

**2027 సంక్రాంతి బరిలో నవ్వుల జాతర:**

ఈ భారీ మల్టీస్టారర్ చిత్రాన్ని ఫ్యామిలీ ఆడియన్స్‌ను ప్రధానంగా టార్గెట్ చేస్తూ, 2027 సంక్రాంతి కానుకగా థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ పక్కా ప్లానింగ్‌తో ఉన్నారు. సంక్రాంతి సీజన్ అంటేనే ఫ్యామిలీస్ అన్నీ థియేటర్లకు క్యూ కడతాయి. అలాంటి టైమ్‌లో రవితేజ, శ్రీవిష్ణు కలిసి ఒకే ఫ్రేమ్‌లో కడుపుబ్బా నవ్వించడానికి వస్తుండటంతో బాక్సాఫీస్ వద్ద నవ్వుల పండగ గ్యారెంటీ అనే చర్చ అప్పుడే మొదలైంది. మాళవిక మోహనన్ గ్లామర్ కూడా తోడవ్వడం ఈ పండుగ వినోదానికి మరింత ప్లస్ కానుంది.

రవితేజ, శ్రీవిష్ణు, హసిత్ గోలి, దిల్ రాజు.. ఇలా క్రేజీ టాలెంట్ అంతా ఒకే చోట చేరి సృష్టిస్తున్న ఈ సినిమా టాలీవుడ్‌లో సరికొత్త ట్రెండ్ సెట్ చేయబోతోంది. మాస్ మహారాజా పక్కన మాళవిక మోహనన్ కెమిస్ట్రీ ఎలా ఉండబోతోందో చూడాలనే కుతూహలం అందరిలోనూ ఉంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌కు మరియు హీరోయిన్ ఎంపికకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనుంది. మరి 2027 సంక్రాంతి బరిలో రాబోతున్న ఈ 'వీరాధివీరులు' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డుల సంచలనం సృష్టిస్తారో చూడాలి.

అదితి మెరిసే చీర లుక్‌లో తలదాచుకుంది



PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com